Dep... Public Relations, Hyd. A.P.

100017

Estd 1926

THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

Regd. No. H 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు	27-00
అర్ధ సంవత్సరానికి	"	14-00
3 నెలలకు	"	7-00
విడిశాపీ	7	పైసలు
ఆదివారం సంచిక	10	"

మూడునెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ.

మద్రాసు ఆసుపత్రిలో శ్రీ పి.వి.జి. రాజు చేరిక

మద్రాసు ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. జి. రాజు నేడిక్కడి కింగ్ ఇన్స్టిట్యూట్ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో చేర్పబడ్డారు. గత సంవత్సరం మే నెలలో ఆయన నాగపూర్ సమీపాన కారుప్రమాదానికి లోనై తలకు బలమైన గాయాలు తగిలి స్పృహతప్పుండానే బహుశాలం చండీగఢ్ ఆసుపత్రిలో చికిత్సపొందినట్లు కున్నారు. ఆయన స్వస్థులుగానే కనిపించినప్పటికీ అప్పటినుండి ఆయన ఎడమచేయి, ఒక వ్రేలు సరిగా పనిచేయడంలేదట.

సంపుటి 18 సంచిక 38 • హైదరాబాదు 9 ఫిబ్రవరి, 1965 మంగళవారం • 4 పేజీలు 7 పైసలు

సత్వరం జాన్సన్ - కోసిగిన్ చర్చలకై ఇండియా సూచన

వీట్నాంప్రజలకై శ్రీశాస్త్రిప్రకటన: ఫ్రెంచి ప్రధాని ఏకాభిప్రాయం

లాల్ బహద్దర్ - ఫ్రాంకో చర్చలు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

వీట్నాం పరిస్థితి తీవ్రస్థాయికి చేరకుండా నిరోధించడానికి ప్రయత్నించాలని కోరుతూ అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు, రష్యా ప్రధాని కోసిగిన్‌కు విజ్ఞప్తి లేఖలు పంపుతున్నట్లు భారత ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి నేడిక్కడ వెల్లడించారు. అగ్నేయాశియా పరిణామాలను ఉభయులూ కలిసి చర్చించుకోవాలని ఆయన ప్రతిపాదించారు.

వీట్నాం సమస్యతో సంబంధించిన అన్ని పక్షాలవారూ ఉత్తర దక్షిణ వీట్నాములలో కవ్వింపు చర్యలు మానివేయాల్సిందిగా నేడు భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది కూడా.

నిరాలస్యంగా జెనీవాపద్ధతి రాజ్యాల సమావేశంజరిగి ఈ సమస్య పరిశీలింపబడాలనికూడా భారతప్రభుత్వం నేడు తనప్రకటనలో కోరింది. భారత విదేశాంగశాఖ వీట్నాం పరిస్థితిపట్ల ఆందోళన వ్యక్తంచేస్తూ నేడు వెల్లడించిన ప్రకటన అంశాలు ఫ్రెంచి ప్రభుత్వ అభిప్రాయాలకుకూడా అనుకూలముగా ఉన్నాయని నేడు ఢిల్లీ చేరుకున్న ఫ్రెంచి ప్రధాని పాంపిడో తెలియజేశారు.

ఫ్రెంచి ప్రధాని పాంపిడో నేడు రావల్పిండి నుండి న్యూఢిల్లీ చేరిన వెంటనే ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రితో సంభాషణలు ప్రారంభించారు. ఇరువురూ వీట్నాం పరిణామాలనుకూడా చర్చించారు. ఉభయులూ చర్చించుకున్నప్పుడు విదేశాంగ మంత్రులు సహాయకులుగా హాజరయినారు. ప్రధానులు అరగంట చర్చలు సాగించిన వెనుక అధికారుల స్థాయి సమావేశం కొనసాగింది.

విలేఖరులతో మాట్లాడుతూ శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి భారత అభివృద్ధి పథకాల నిమిత్త ఫ్రాన్సునుండి ఆర్థిక సహాయాన్ని కోరినట్లు ప్రస్తావించారు. భారత ప్రభుత్వ శాంతిపోషణ విధానాన్ని, అలీన విధానాన్ని, శాంతియుత సహజీవనవిధానాన్నితనచర్చల్లో ఫ్రెంచి ప్రధానికి శ్రీ శాస్త్రి విస్పష్టం చేశారు. ప్రాన్సు అనుసరిస్తున్న శాంతి విధానాన్ని ఆయన అభినందించారు.

ఉభయప్రధానుల చర్చల్లో ప్రపంచ సమస్యలన్నీ ప్రస్తావనకు వచ్చాయని తెలుస్తున్నది.

ఈ చర్చల్లో వైనా ప్రస్తావనవచ్చిన దట్టాని ఏసందర్భంగా వచ్చిందో వివరించబడలేదు. ఐక్యరాజ్యసమితి విస్తృతంకాకుండా చూడడానికి వైనాతోసహా అలుదురాజ్యాల సమావేశము జరపాలన్న డిగాల్ ప్రతిపాదన కేంద్ర చర్చల్లో పరిశీలనకు రాలేదు.

భారత విదేశాంగ మంత్రి శ్రీ సర్దార్ స్వర్ణసింగ్ భారతార్థిక ప్రగతి కృషిని నమీక్షించారు. ఫ్రెంచి విదేశాంగమంత్రి మారిస్ కావేడిముర్విల్ తామే స్వయంగా భారత ప్రగతిని దర్శించగలుగుతున్నందుకు హర్షము ప్రకటించాడు.

నేటిఉదయం ఫ్రెంచిప్రధాని దంపతులకు పాలమిమానాశ్రయములో ఘనస్వాగతం ఇవ్వబడింది. (తొలి వార్తలు రెండోపేజీలో...సం) మధ్యాహ్నము ఫ్రెంచి రాయబారిఇంట పాంపిడో విందుజరగించారు. విమ్మట రాజఘాట్‌ను, శాంతివనాన్ని సందర్శించి మహాత్మాగాంధి, జవహర్లాల్ నెహ్రూలకు జోహార్లర్పించారు.

ప్రధాని శ్రీ శాస్త్రి ఈ రాత్రి పాంపిడో గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో విందుచేశారు. రేపు ఉభయ ప్రతినిధివర్గాల చర్చలు కొనసాగుతాయి.

మరో జెనీవా సమావేశానికి సమయం ఆసన్నం కాలేదట

బ్రిటిషుమంత్రి అభిప్రాయం

లండన్, ఫిబ్రవరి 8

నేడుకూడా అమెరికన్ విమానాలు ఉత్తర వీట్నాంలోని వీట్ కాంగ్ గెరిల్లా స్థావరాల మీద దాడుల్ని కొనసాగించినట్లువార్తలువెల్వడిడ్డాయి

అలాగే ఉత్తరవీట్నాం రాజధాని హనాయ్‌నుండి వెల్వడిన వార్తలప్రకారం గత 48 గంటలలోను 10 అమెరికా విమానాలు కూల్చివేయబడినట్లు తెలుపబడుతున్నది.

బ్రిటిష్ విదేశాంగ మంత్రి మైకేల్ స్టీవర్టు నేడు కామన్స్‌సభలో వీట్నాం పరిస్థితిపై ఒక ప్రకటన చేస్తూ ఇండో-చైనా వ్యవహారాలపై మరో జెనీవా సమావేశం ఏర్పాటు చేయడానికి ఇంకా సమయం ఆసన్నం కాలేదని అభిప్రాయం వెల్లడించారు. అమెరికా చర్యవల్ల ఆ ప్రాంతంలో ప్రమాదమేర్పడినట్లు బ్రిటన్ భావించడము లేదన్నాడు కూడా.

నిప్పును నిగ్రహించే గౌనులు

లండన్, ఫిబ్రవరి 8

మంటలనూ నిప్పునూ నిరోధించే కొత్తగౌన్లు బ్రిటన్‌లో తయారవుతున్నవి పిల్లలకోసం ప్రత్యేకంగా వీటిని తయారు చేస్తున్నారు. నిప్పు మంటలు అంటుకొనని వాటితో తయారయినవయితే తప్పు పిల్లలు రాత్రి ఉడుపులను ధరించేవరాదనే నిషేధం బ్రిటన్‌లోకి వచ్చిన ఫలితముగా ఈ కొత్త రకం గౌన్లు తయారవుతున్నవి. "టెక్లాన్"తో తయారయిన గౌన్లు ఇవి.

కాశ్మీర్ సమస్య పరిష్కారం కాకతప్పదు

ఢిల్లీకి చేరుకున్న షేకబ్దుల్లా అభిప్రాయం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

కాశ్మీర్ సమస్యకు పరిష్కారం పంథించక తప్పదు, సంభవిస్తుంది కూడా అని నేడిక్కడికి చేరిన షేకబ్దుల్లా అన్నాడు. భారత నాయకులతో తాను సాగించిన మంతనాలు జవహర్లాల్ నెహ్రూ మృతి సమయానికిస్థాయిలో ఉన్నవో ఇప్పుడూ అలాగే ఉన్నాయని కూడా ఆతడన్నాడు. ఢిల్లీలోఉన్న స్వల్పవ్యవధిలో తాను ప్రధానిని కలుస్తానని షేకబ్దుల్లా తెలిపాడు.

కాశ్మీర్‌లోని రాజకీయ పరిస్థితిలో ఏమీ మార్పులేదనీ కాశ్మీర్‌లో కాంగ్రెసు పాదుకొని పుంజుకుంటుందని తాను భావించడంలేదనీ షేకబ్దుల్లా అభిప్రాయం వెల్లడించాడు.

మక్కా యాత్రకు వెళ్తున్న షేకబ్దుల్లా 11వ తేదీన బొంబాయి చేరుతాడు.

రాష్ట్రపతితో శ్రీ శాస్త్రి భేటీ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ప్రధాని శ్రీ లాల్ బహద్దర్ శాస్త్రి ఈవేళ రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఇరువురూ గంటసేపుచర్చించుకున్నారు.

చైనా శత్రు చర్యల పట్లు ఆందోళన

సిక్కిం మహారాజా ప్రకటన: భారతప్రభుత్వ రక్షణ స్తోమత పట్లు విశ్వాసం వెల్లడి

గాంగ్‌టక్, ఫిబ్రవరి 8

"ముప్పుపొంచి కన్న చైనా వారు ఇప్పుడు సిక్కింపట్లు ఎక్కువ శత్రుత్వభావాన్ని ప్రదర్శిస్తున్నారు; ఈ పరిస్థితి ఆందోళనకరంగానే ఉంది" అని ఈవేళ విలేఖరుల గోష్ఠిలో సిక్కింరాజు పాల్డెన్ తొండుప్ నామ్‌గ్యాల్ ఒక ప్రశ్నకు జవాబిస్తూ తెలిపాడు.

అయితే భీకరమైన దాడివలనివ అవసరమేమీలేదనీ భారతప్రభుత్వం తీసుకున్న రక్షణ చర్యలవల్ల పూర్తి విశ్వాసం తమకున్నదనీ కూడా సిక్కిం మహారాజా ప్రకటించాడు.

సిక్కిం మహారాజా మార్చి 1నుండి 5 వరకు భారత దేశంలో పర్యటనదానికి కార్యక్రమం నిర్ణయమై ఉంది.

మధ్యప్రదేశ్‌లో తూర్పు పాకిస్తాన్ కాందిశీకుల పునరావాసం

రు. 14.67 కోట్లతో పరిశ్రమల నెలకొల్పడానికి స్కీములు

భోపాల్, ఫిబ్రవరి 8

తూర్పు పాకిస్తాన్‌నుండి వచ్చిన కాందిశీకుల పునరావాసానికై రూ. 14.67కోట్ల వ్యయముతోకూడుకున్న వివిధ పరిశ్రమలు నెలకొల్పబడుతాయని మధ్యప్రదేశ్ గవర్నర్ హెచ్. వి. పటాస్కర్ నేడు వెల్లడించారు. ఈ పరిశ్రమలకు సంబంధించిన స్కీములు కేంద్ర ప్రభుత్వం పరిశీలనలోఉన్నాయి.

మధ్యప్రదేశ్ ప్రభుత్వం 25 వేల కాందిశీక కుటుంబాల పునరావాస బాధ్యతను తీసుకున్నది. ఇందులో 12 వేల మందికి భూములు చూపబడుతాయి. 13 వేలమందికి పరిశ్రమలలో ఉద్యోగం కల్పించబడుతుంది. మధ్యప్రదేశ్ గవర్నర్ నేడు శాసన సభ సమావేశాన్ని ప్రారంభించారు. ఈ బడ్జెటు సమావేశం రెండు నెలలపాటు కొనసాగుతుంది. మన సరిహద్దులలో దురాక్రమణదార్లు పొంచి ఉన్నంతకాలం జాతిరక్షణ కృషిలో మధ్యప్రదేశ్ రాష్ట్రం తూర్పాన పాత్రను నిర్వహించాలని పటాస్కర్ వివరించారు.

పర్వత డివిజన్‌లకయి సైనికులకు శిక్షణ

బారెల్లి, ఫిబ్ర 8

పర్వత డివిజన్‌కై శిక్షణ ఇవ్వబడుతున్న సైనికుల కేంద్రాలను రక్షణ మంత్రి శ్రీ వై. బి. చ్యవన్ నిన్న దర్శించారు.

శిక్షణ పొందుతున్న అభ్యర్థుల ఫిరంగుల అమర్పడంలోను కాల్పుల సాగించడంలోను తమ కౌశలాన్ని ప్రదర్శించారు. రక్షణ మంత్రి సైనిక అధికారులనుకలిసి శిక్షణ కార్యక్రమాల గూర్చి చర్చించారు.

కైరో పశ్చిమ జర్మనీ సంబంధాలు

కైరో, ఫిబ్రవరి 8

పశ్చిమ జర్మనీ ఇజ్రాయిల్‌కు ఆయుధ సహాయాన్ని మానవలెనో అ దేశంతో దౌత్య సంబంధాల తెగదెంపులు చేసుకోవడానికి ఈజిప్టు అరబ్ రిపబ్లిక్ నిర్ణయించుకున్నది.

అర్ధ రాత్రి అగ్ని ప్రమాదం

జోగిపేటవద్ద గ్రామంలో ముగ్గురు పిల్లల మృతి

హైదరాబాదు, ఫిబ్ర 8

జోగిపేట తాలూకాలోని ఒక గ్రామంలో అర్ధ రాత్రి అకస్మాత్తుగా ఒక ఇటికి నిప్పంటుకున్న ప్రమాదములో ఆ ఇంట నిద్రిస్తున్న ముగ్గురు పిల్లలు అగ్నిజాహుతియినట్లు ఇక్కడికి వర్తమానం అందింది.

ఈ పిల్లల తల్లిదండ్రులు, మరో బిడ్డతాలికగాయపడ్డారు.

ఈ ప్రమాదంలో మూడుగుడిసెలు కాలిపోయాయి.

ఇద్దరు ఘానా మాజీ మంత్రులకు ఉరిశిక్ష

అక్రా, ఫిబ్రవరి 8

ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి కుట్రచేశారన్న నేరంపై ఇరువురు ఘానా మాజీ మంత్రులు, మరోముగ్గురికి నేడు మరణశిక్ష విధించబడింది.

నాల్గువారాలపాటు ఈ ఐదుగురిని 12 మందిగల న్యాయస్థానం విచారించింది.

తాము నిర్దోషులమని ఈ ఐదుగురు కూడా చివరి వాఖ్యాలాల్లో పేర్కొన్నారు. వీరికి ఉరిశిక్ష విధించబడింది.

పశ్చిమ బెంగాల్ శాసనసభ గందరగోళం

ప్రతి పక్షాల అభ్యంతరాల మధ్య ప్రసంగం చదువకుండానేగవర్నర్ మరలిపోయిన సంఘటన

కలకత్తా, ఫిబ్రవరి 8

పశ్చిమ బెంగాల్ శాసనసభ బడ్జెట్ సమావేశపు ప్రారంభదినం సందర్భముగా ఈవేళ గవర్నరు కుమారి పద్మజానాయుడు ప్రతిపక్షాలవారి గందరగోళంవల్ల తమ ప్రసంగాన్ని చదువకుండానే సభ వెళ్ళి పోవాల్సి వచ్చింది.

కుమారి పద్మజానాయుడు "మీరు నన్ను మాట్లాడనీయనప్పుడు నాప్రసంగాన్ని శాసనసభలో ప్రవేశపెట్టి పోతున్నాను" అని ప్రకటించి వెళ్ళిపోయినట్లు ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్ చెప్పారు. ఆమె వెళ్ళిపోతుండగా ప్రతిపక్షాలవారు 'సిగ్గు సిగ్గు' అనినినాదాలు చేశారు.

గవర్నర్ కుమారి పద్మజానాయుడు ప్రసంగం చదువడానికి లేవగానే ఫార్వర్డు బ్లాక్ నాయకుడు శ్రీ హేమంత లోస్ లేచి ఇదివరకే మాము ఆహార పరిస్థితిని చర్చించదలిచినప్పుడు శాసనసభకు ఎదుకు సమావేశపరచలేదని సవాలు చేశారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ జ్యోతిబాసు లేచి భారత నిబంధనలకి వ్యతిరేకమైన విచారణలు లేకుండానే 14 గురు శాసన సభ్యులు ఇరువురుశాసన మండలి సభ్యులు నిర్బంధంలో ఉంచబడిన పరిస్థితిపట్ల ఆక్షేపణ తెలిపారు. శాసన సభ్యులందరనూ హాజరుకావలసినదని కోరుతూ గవర్నరు పంపిన ఉత్తర్వు జైళ్ళలోని వారికి కూడా అందింది, కాగా వారిని నిర్బంధిస్తూ మునుపు జారీ అయిన ఉత్తర్వులు రద్దయినట్లే అయినా వారిని ప్రభుత్వం విడుదల చేయలేదని శ్రీ జ్యోతిబాసు అన్నారు.

గవర్నరు తన ప్రసంగాన్ని చదువకుండా వెళ్ళిపోవడం ఇంతకు మునుపెన్నడూ జరుగలేదు తరవాత కొంతసేపటికి మళ్ళీ సమావేశ మందిరంలో అందరూ చేరారు. స్పీకర్ అధ్యక్షస్థానంలో కూర్చున్నారు. అయితే గవర్నర్ శాసన సభా సమావేశాన్ని ప్రారంభించవలసి వచ్చినప్పుడు స్పీకర్ అస్థానాన్ని ఆక్రమించే వీలులేదని ప్రతిపక్షాలవారు ఆక్షేపించారు. గవర్నర్ సభలో ప్రసంగించినట్లేనని కొన్ని పరిస్థితుల్లో ఆమె పూర్తిగా ప్రసంగాన్ని చదువలేకపోయారనీ స్పీకర్ అనగా "ఈ ప్రకటన మోసం" అని శ్రీ జ్యోతిబాసు తరితరులు విమర్శించారు. ఆ పదాన్ని ఉపసంహరించుకోవలసినదిగా స్పీకర్ శ్రీ జ్యోతిబాసును ఆదేశించినంటనే గవర్నర్ ప్రసంగాభినందన తీర్మానాన్ని ప్రతిపాదించాల్సిందిగా కాంగ్రెసు శాసనసభా పార్టీ కార్యదర్శిని కోరారు.

దీనిపై పలువురు ప్రతిపక్ష సభ్యులు స్పీకర్ స్థానంవద్దకు వచ్చి గుమిగూడి ఈ చర్య అక్రమమని ఆక్షేపణలు చేశారు. ఆ విమ్మట స్పీకర్ సభను రేపటికి వాయిదా వేస్తూ వెంటనే ప్రకటించారు.

శాసన మండలిలో కూడా ఇలాగే ప్రతిపక్షాలవారు అభ్యంతరాలు తెలుపగా అధ్యక్షుడు తొలుతవేసి కార్యక్రమాన్ని చేపట్టారు వెంటనే ప్రతిపక్షాల వాకౌట్ జరిపాయి, సభ వాయిదా వేయబడింది.

మూడడుగుల తాళం చెవి!

బ్రాడ్‌ఫోర్డ్ (డాడ్), ఫిబ్రవరి 8

వేముల్లను తయారుచేసే కర్మాగారంతోబాటు మూడు అడుగులపొడవువున్న తాళం చెవిని కూడా ఇటీవలనే బ్రాడ్‌ఫోర్డ్‌లోని మునిసిపల్ మ్యూజియంలో చేర్చటం జరిగింది. ఈ తాళపు చెవి సైజు మూడడుగులు కావడం ఇక్కడఅందరినీఆశ్చర్యపరించింది.

ఇటీవలి రోజులలో తమతమ కళ్లను అందంగా అలంకరించేందుకు ప్రాచీన వస్తువులు మీదనే జర్మన్ వారు దృష్టిని లగ్నం చేస్తున్నారు. (యు.పి.ఎస్.)

యు. పి. శాసన సభలో గవర్నర్ ప్రసంగం బాయ్‌కాట్

ప్రతిపక్షాలవారి చర్య

లక్నో, ఫిబ్రవరి 8

ఉత్తర ప్రదేశ్ శాసనసభ బడ్జెట్ సమావేశ ప్రారంభం సందర్భంగా నేడు గవర్నర్ ఉభయసభల సంయుక్త సమావేశములో ప్రసంగం కాని తరవాత సంయుక్త సోషలిస్టులు, కమ్యూనిస్టులు రిపబ్లికన్‌లు, రాదాపు పండమంది స్వతంత్ర సభ్యులు బాయ్‌కాట్ చేశారు. ప్రభుత్వ ఆహార విధాన వైఫల్యానికి నిరసనగా ఈ బాయ్‌కాట్ జరిగింది.

గవర్నర్ శ్రీ విశ్వనాథ దాస్ ప్రసంగం చదువడానికి లేవగానే ఎస్. యస్. పి. నాయకుడు లేచినిలువబడి గవర్నరు హిందీలో ప్రసంగించకోరుకున్నందుకు అభినందించారు. అయితే ఆహార విధానములో ఘోరముగా విఫలమయిన ప్రభుత్వాన్ని రద్దుపరచనందుకు నిరసనగా మీ ప్రసంగాన్ని బాయ్‌కాట్ చేస్తున్నామని ఆయన ప్రకటించారు. అలాగే కమ్యూనిస్టు నాయకుడు జడ్. ఏ. అహ్మదుకూడా ప్రకటించారు.

అనంతరం ప్రతిపక్షాలవారు, స్వతంత్రులు సభనుండి వెళ్ళిపోయారు.

డి. ఎం. కె, స్వతంత్ర పార్టీల నిషేధం

శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ డిమాండు

మద్రాసు, ఫిబ్ర 8

ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ ప్రస్తుతం మద్రాసు రాష్ట్రంలో సాగుతున్న హిందీ వ్యతిరేకోద్యమం మంచా ద్రవిడమున్నేట్ర కజగం, స్వతంత్ర పార్టీల రాజకీయపు పెత్తుగడ కాబట్టి రాష్ట్రంలో శాశ్వత శాంతి నిమిత్తం ఈ రెండు పార్టీలను నిషేధించాలని కోరారు.

శ్రీ నాయకర్ ఇటీవలగా పార్టి విచ్ఛిన్నమయ్యేదాకా కజగం నాయకుడుగా పరిగణింపబడిన వ్యక్తి

వరద నివారణ విషయాల నిపుణుల సంఘం

ఆంధ్రప్రదేశులో పర్యటన కార్యక్రమం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

గోదావరి, కృష్ణా, గుంటూరుజిల్లాలలో వరదల నివారణకు ఒక సమగ్ర పథకాన్నిరూపొందించడానికై భారత ప్రభుత్వ విద్యుచ్ఛక్తి, నీటిపారుదల మంత్రిత్వశాఖ నియమించిన వరద నివారణ విషయాల నిపుణుల సంఘం, గోదావరితీరాన్ని, మధ్యడెల్టాప్రాంతాలను తిరిగి ఫిబ్రవరి 15 నుండి 18 వ తేదీవరకు పరిశీలించే నిమిత్తం ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించనున్నది.

ఫిబ్రవరి 15 వ తేదీ ఉదయం యీ నిపుణులు గన్నవరం, విమానాశ్రయానికి చేరుకుంటారు. అటేగంటకు ఏలూరుకు వస్తారు. తర్వాత సాయంకాలం 5 గంటకు దవళేశ్వరానికి, 7 గంటకు కాకినాడనూ సందర్శిస్తారు. మర్నాడు గోదావరి తూర్పు డెల్టా ప్రాంతంలోని రైతుల విజ్ఞాపనపత్రాలను స్వీకరిస్తారు. ఉదయం పిక్కవోలు తూమును పరిశీలించేనిమిత్తం 10గంటకు బయలుదేరుతారు. మధ్యాహ్నం భోజనానికి తిరిగి కాకినాడ చేరుకుంటారు. మధ్యాహ్నం 2-30 గంటలకు తుల్యాగారు, పెద్దిపాలెములను పరిశీలించే నిమిత్తం వెళ్తారు. తరువాత అమలాపురం చేరుతారు.

17వ తేదీన గోదావరి మధ్యడెల్టా ప్రాంతాలలోని రైతుల విజ్ఞప్తులను స్వీకరిస్తారు. అమలాపురం, కౌనికమొదలయిన తూములను పరిశీలించే నిమిత్తం ఉదయం 10 గంటకు బయలుదేరివెళ్ళి మధ్యాహ్నం భోజనానికి అమలాపురం చేరుకుంటారు. పలివెల, గొర్రికాల, ఇంకా ఇతర మధ్య డెల్టా తూములను పరిశీలించే నిమిత్తం మధ్యాహ్నం 2-30 గంటలకు బయలుదేరుతారు. రాత్రికి పిడిగరగర టిపుచ్చుకున్న అనంతరం దవళేశ్వరానికి తిరిగి వస్తారు. 18వ తేదీన రాజమండ్రి నుండి విజయవాడకు బయలుదేరి వస్తారు. అదేరోజు ఉదయం 8 గంటలకు కారులో విజయవాడ నుంచి హైదరాబాదుకు బయలుదేరి సాయంకాలం 4-30 రాజధానికి చేరుకుని అదేరాత్రి 8-05గంటలకుఢిల్లీకిబయలుదేరుతారు.

మద్రాసులోని 8 మందిబట్టల వ్యాపారస్తులపైప్రాసిక్యూషన్

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఆదాయపన్ను ఎగగొట్టినందుకు మరికొన్ని ఇతర నేరాలకుగాను మద్రాసులోని 8 మంది బట్టల వర్తకులపై ప్రాసిక్యూషన్ చర్యలు గైకొనడానికి కేంద్ర పరిశోధనాధికారుల బ్యూరో ఆర్థిక నేరాల విభాగంవారు ఉద్యుక్తులవుతున్నారని తెలుస్తున్నది.

ఈ వర్తకులు ఎగవేసిన ఆదాయం పన్ను 50 లక్షల రూపాయలు ఉంటుందట.

ఇంతేకాక ఈ బట్టల వ్యాపారస్తులు ఎగుమతి ప్రోత్సాహకపథకాన్ని దురుపయోగ పరిచారనీ, విదేశీ ద్రవ్యనిధి ధనాన్ని ఉల్లంఘించారనీ, లోగన్ హుండీ అకౌంట్లు నిర్వహిస్తూ నల్లధనీకుడికూడా తెలుపబడుతున్నది.

ఇండో-చైనా రాజ్యాలలో శాంతి ఏర్పడాలి

బొంబాయి, ఫిబ్ర 8

ఇండో-చైనా రాజ్యాలకు పూర్తి స్వాతంత్ర్యం ఇండాలని అదేరాజ్యాలపై ఏరాజ్యాలు పెత్తనం వహించగూడదని భారత ప్రధాని లాల్ బహద్దర్ శాస్త్రి ఫ్రెంచి వార్తా సంస్థకు ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ఇండో-చైనా విషయమై 1954 సంవత్సరపు జెనీవా ఒప్పందానికి పూర్తిగా కట్టుబడిఉండాలని ఈ రాజ్యాల సమస్యలు శాంతియుతంగా పరిష్కరించబడాలని భారత దేశం కోరుతున్నదని ప్రధాని శాస్త్రి సూచించారు.

రాజమండ్రి మునిసిపల్ స్టేడియమ్ వద్ద పారిశ్రామిక ప్రదర్శనము

(ఎగ్జిబిషన్ సొసైటి, హైద్రాబాద్ వారి ఆధ్వర్యమున నిర్వహింపబడుచున్నది.)

20-2-1965 నుండి 21-3-1965 వరకు

మన జాతి సాధించిన మహత్తర విజయముల వెల్లడించుటకు మరియు

మీ వాణిజ్య వ్యాపారములను విస్తరింపచేయుటకు ఉత్తమ అవకాశము పొందగలుటకు మీరుకూడ ఆలోచించండి.

స్టాల్సుకొరకు దరఖాస్తులు అందచేయుటకు 15-2-1965 ఆఖరు తేది

మిగతా వివరములకు కన్వీనర్‌తో గాని లేక ఎగ్జిబిషన్ సొసైటి, హైదరాబాద్ వారితో గాని సంప్రదించండి

టెలిఫోన్ నెం: 41553 (ఎగ్జిబిషన్ సొసైటి, హైదరాబాద్)
టెలిఫోన్ నెం. 32 లేక 153 (రాజమండ్రి)

శాకుర్ లాల్
కమిషనర్
రాజమండ్రి మునిసిపాలిటి, కన్వీనర్.

దర్శించండి:

అఖిలభారత పారిశ్రామిక ప్రదర్శనం హైద్రాబాద్

ప్రదర్శనపు ఆఖరి రెండు రోజులు

(Ex-65-37)

పారిశ్రామిక ప్రదర్శనము రాజమండ్రి

మున్సిపల్ స్టేడియమ్ రాజమండ్రివద్ద

శాశ్వతాలిక విద్యుచ్ఛక్తి నిర్మాణము మరియు లొంగులు, తట్టీలతో శాశ్వతాలిక స్టాల్స్‌ను కట్టుటకొరకు లైసెన్సుదు కంట్రాక్టర్లనుండి టెండర్లు కోరబడుచున్నవి.

సదరు టెండర్లు కన్వీనర్‌కు 12-2-1965 తేదీ లేక అంతకుముందు అందునట్లు పంపవలెను.

టెండరు ఫారములు కన్వీనర్‌నుండి గాని లేక ఎగ్జిబిషన్ సొసైటి, హైదరాబాద్ నుండిగాని పొందగలరు.

(శాకుర్ లాల్)
కమిషనర్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్
కన్వీనర్

జనరల్ నీవిన్ ఆగ్రా ప్రయాణం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

బర్మా విప్లవ సంఘపు అధ్యక్షుడు జనరల్ నీవిన్ నిన్న ఢిల్లీ నుండి ఆగ్రాకు బయలుదేరి వెళ్ళారు. నిన్న వివాహ సమయాన ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రితో విస్తారంగా చిన సంభాషణ జరిపారు. ఉభయులూ చర్చించిన విషయాలు పూర్తిగా కొనసాగినట్లు తెలుస్తున్నది. బర్మా ప్రభుత్వ ఆహ్వానం మేరకు జనరల్ నీవిన్ పాకిస్తాన్‌కు బయలు దేరేముందు ఫిబ్రవరి 12 న సంయుక్త రాష్ట్రాలకు జారీఅవుతుంది.

నిన్నసాయంత్రం విమానాశ్రయంలో రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని శాస్త్రి జనరల్ నీవిన్‌కు వీడ్కోలిచ్చారు.

ఎస్.ఎస్.పి. పక్షాన డా॥ లోహియా మొగ్గు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

సంయుక్త సోషలిస్టుపార్టీలో కేరళ విషయం గురించి చర్చించడం ప్రారంభించినట్లు నేడిక్కడ డా॥ రామమనోహర్ లోహియా (ఎస్.పి) వెల్లడించారు. డా॥ లోహియా నిన్న పైలా బాబుకు బయలు దేరారు. పార్వతీపురం, పెజంట్స్-వర్కర్స్ పార్టీలు కూడా సంయుక్త సోషలిస్టు పార్టీలో పూర్తిగా ఐక్యంకాగలవని ఆయన ఆశించారు.

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ సమావేశాలు

నెల్లూరు, ఫిబ్రవరి 8

నెల్లూరుజిల్లా స్వతంత్రపార్టీ కార్యవర్గ సభ్యుల సమావేశము ఇటీవల జిల్లాపార్టీ కార్యాలయములో శ్రీ జేజవాడ రామచంద్రారెడ్డి అధ్యక్షతన జరిగినది.

కాంగ్రెసు ప్రభుత్వ పరిపాలన ఆహార సమస్యను మిక్కిలి గడ్డుస్థితిలోనికి తెచ్చినది కాబట్టి ప్రజాసామాన్యుల యొక్క ఇబ్బందులను మనస్సుకు తెచ్చుకొని ఏరంపాలనా విధానమును సవరించుకొనుట అవ్యవసరమని ఈసభవారు తీర్మానించారు.

"ఎరువుల పంపకముగానీ, నీటి పారుదల వసతులు లేక తేయుటలోగానీ, వ్యవసాయదారులకు ఋణములు ఇచ్చుటలోగాని పడిచువారికి ఇతర సహాయములు చేయుటలోగానీ, నిరంకుశత్వమును రాజకీయాధిపత్యబుద్ధిని మానుకొన్న పరిపాలన జరిగినపుడే దేశములో నేడున్న ఆహార క్లిష్టపరిస్థితులు తొలగి స్వయంపోషకమైన అర్థిక అభివృద్ధికలుగునని" వారు మరొక తీర్మానము చేశారు.

డైనమైట్ పేలి 13 మందికి గాయాలు

పాన్‌జిమ్ ఫిబ్రవరి 8

ఇక్కడికి 25 మైళ్ళ దూరములో ఉన్న డలోలిమ్ విమానాశ్రయము సమీపములోని ఒక పూరిపాకలో ఒక కంట్రాక్టరు నిలవచేసి ఉంచిన డైనమైట్ పేలి 13 మందికి గాయాలైనవి. అందులో ఒకరికి తీవ్రముగా గాయాలైనవి.

ఈ పేలుడు సంభవించిన సమయములో వీరంతా నిద్రిస్తున్నారు. కిరంతా కంట్రాక్టరు పనిచేస్తున్న కూలీలు. ఈ ప్రమాదానికి ఎలాంటి అనుమానాస్పదమైన కారణాలులేవని పోలీసులు అన్నారు.

సింగరేణి గనులపై ప్రత్యేక సంచిక

కొత్తగూడెం, ఫిబ్రవరి 7

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గుపరిశ్రమలో సాధించిన అభివృద్ధిపట్ల కార్మికమంత్రి శ్రీ సంజీవయ్య సంతృప్తి ప్రకటించారు.

ఆంధ్రప్రదేశ్‌లో బొగ్గు పరిశ్రమ 75 వర్షములు పిన్నగుచున్నది. ఈ సందర్భములో ఒక ప్రత్యేక సంచికను ప్రచురించారు. ఆ సంచికకు శ్రీ సంజీవయ్య ఒక సందేశము పంపించారు. ఈ సంచికను నిన్న ఆవిష్కరించారు.

రాష్ట్ర ఆర్థిక మంత్రి డా॥ చెన్నారెడ్డి పంపిన సందేశములో, ఆధునిక పద్ధతులద్వారా సింగరేణి గనులలో ఉత్పత్తిని పెంచవచ్చని అన్నారు.

పాలుగల ప్రణాళికలో పరిశ్రమకు కావలసిన బొగ్గును యీ పద్ధతులలో సప్లయి చేయగలమని ఆయన ఆశించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజు కేరళ, ఆంధ్రప్రదేశ్ గవర్నర్లు, ఈ గనుల మాజీ జిఎమ్ జనరల్ మేనేజరు పి. వెంకటరావు సందేశాలు పంపారు.

సింగరేణి గనుల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎస్. కె. పట్టాభిరామ్ కూడా ఈ సందేశాల్లో ప్రకటించారు.

గోలకొండ పత్రిక

ఫోన్ నెం 35280

9-2-1965

మంగళవారము

భారతదేశములో బర్మా అధ్యక్షుడు

బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ మొన్నటి శుక్రవారమునాడు భారతదేశానికి విచ్చేసినారు; బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ ఒక వారము రోజులపాటు మనదేశములో పర్యటించగోరు. మన పొరుగు దేశమయిన బర్మా అధ్యక్షుడు మనదేశములోసుహృద్భావనపర్యటనకొరకు రావడము చాల సంతోషకరమయిన సంగతి. ఢిల్లీ విమానాశ్రయములో మాట్లాడుచు జనరల్ నెవిన్ అభిప్రాయపడినట్లు భారతదేశము బర్మీయులకు ప్రత్యేకించి తరతరాలనుండి బర్మా-భారత దేశాలమధ్య స్నేహసంబంధాలు నెలకొనియున్నవి. బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ ఢిల్లీకివచ్చిన తరువాత తమ ప్రసంగాలలో స్పష్టముచేసినట్లు చాలపూర్వకాలమునుండి బర్మా భారతదేశాలకు సాంస్కృతికి, వాణిజ్య సంబంధములున్నవి. అనాటినుండి ఉన్న యీ సాంస్కృతిక, వాణిజ్య సంబంధములతో పాటుగా మన రెండుదేశాలు భౌగోళికముగా చాల సన్నిహితముగానున్నవి. ఈ భౌగోళిక సాన్నిహిత్యమువలనగూడామన రెండుదేశాలమధ్య సంబంధాలు విడదీయరానివి. అందువలన బర్మా- భారతదేశాలమధ్య స్నేహము అనివార్యమైనది; చాల ముఖ్యమైనది.

బర్మా, భారతదేశాలమధ్య తీవ్రమైన క్లిష్టసమస్యలుగూడ యేమీలేవు బర్మా-భారతదేశాల మధ్యనున్న ఒకే ఒక సమస్య బర్మాలో స్థిరపడిపోయిన భారతీయుల సమస్య. బర్మాప్రభుత్వము వాణిజ్య వ్యాపారాలమ జాతీయము చేయడమువలన అక్కడ స్థిరపడిపోయిన భారతీయులకు చాల చిక్కులు యేర్పడినవి; అక్కడిభారతీయులకు చెప్పనలవిగాని కష్టనష్టాలు గూడా కలిగినవి. అత్యధికమైన సంఖ్యలో అక్కడినుండి భారతీయులు మనదేశానికి వచ్చివచ్చినారు. బర్మాప్రభుత్వ విధానాలు ఒక్క భారతీయులకు మాత్రమే కష్టముకలిగించు నుద్దేశ్యముతో రూపొందించబడలేదని బర్మా ప్రభుత్వము వివరించుచున్నది. ఈసమస్యనుగురించి ఢిల్లీలో బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ భారత ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి తమ సంప్రదింపులలో చర్చించినారని తెలియుచున్నది. పరియేమైనప్పటికిని యీసమస్య మన రెండుదేశాల మధ్య స్నేహసంబంధాలకుఅడ్డు రాదని చెప్పవచ్చును.

అంతర్జాతీయ రంగములో భారతదేశము అనుసరించుచున్న విధానాలను బర్మా సంపూర్ణముగా బలపరచుచున్నది. అలీన విధానమును, శాంతియుత సహజీవన సూత్రమును బర్మా అధ్యక్షుడు జనరల్ నెవిన్ యెంతో ప్రశంసించినారు. భారతదేశము వలెనే బర్మాగూడా అణ్వస్త్రాల ఉత్పత్తిని వ్యతిరేకించుచున్నది. జాతీయముగా మనదేశమువలెనే బర్మాగూడ తనకు నచ్చినపద్ధతిలో సామ్యవాదసమాజస్థాపన కొరకు ప్రయత్నించుచున్నది. జాతీయముగాను, అంతర్జాతీయ రంగములోను మనరెండుదేశాల మధ్య చాల సామ్యములున్నవి. బర్మా నాయకులు బహిరంగముగా చెప్పినప్పటికిని చెప్పకపోయినప్పటికిని బర్మీయులకు సైతము కమ్యూనిస్టుచైనా ఒక జటిలమైన సమస్యగానే ఉన్నది. కొలంబో దేశాలలో ఒక దేశముగా బర్మా భారత-చైనా సరిహద్దు వివాదము పరిష్కారము కొరకు ప్రయత్నించినది; ఇప్పటికైనను బర్మా నాయకులకు కమ్యూనిస్టుచైనా మొండివైఖరి స్పష్టమయి యుండవచ్చును. శ్రీ శాస్త్రి-జనరల్ నెవిన్‌ల సంభాషణలలో చర్చలలో మన రెండు దేశాలు యెదుర్కొనుచున్న సమస్యలు, అంతర్జాతీయ పరిస్థితి ప్రాధాన్యము వహించగలవు. కమ్యూనిస్టుచైనా మొండి వైఖరిని, దురాక్రమణ తత్వాన్ని విపులీకరించడానికి భారతనాయకులు కృషిచేయవలసియుండును అన్ని దేశాలతోను ప్రత్యేకించి పొరుగుదేశాలతో సత్సంబంధాలను కలిగియుండడము భారత దేశపు ఆశయము. ఇందుకను గుణముగా బర్మా-భారతదేశాలమధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత బలపడగలవని ఆశించుచున్నాము.

చైనా సైన్యంలో రాజకీయాలకు అధిక ప్రాముఖ్యం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

చైనాలో ప్రతిన్ సైన్యాలలో పనిచేస్తున్న అన్ని వర్గాల సైనికోద్యోగుల సర్వీసు మరో సంవత్సరం పొడిగిస్తూ అధ్యక్షుడు లియోషావోచీ ఉత్తరువు జారీచేసారని దళవాయిలందరూ ఆశ్చర్యచకితులయ్యారు. వారికి ఒక రకంగా సంతోషంగానూ ఉన్నది. మరొకవంక ఆందోళనకరంగా ఉన్నది. సైనిక శిక్షణకంటే రాజకీయాలకే ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని పెకింగ్ పెద్దల ఆదేశం. గత ఆరు సంవత్సరాలలో ఈ ఆదేశాలు ఉల్లంఘించారని అనేక మంది దళవాయిలపై నేరారోపణ జరుగడం ఫలితంగా వారిని ఉద్యోగాల నుండి తొలగించి వారిస్థానే క్రొత్త వారిని నియమించడం జరుగుతూ వచ్చింది. కొంతకాలంక్రితం దట్ట ప్రభుత్వ విధానంతో పరిపాలన చేసారనంగా సైనికసిబ్బంది అధిపతి జనరల్ నూను పదవినుంచి తొలగించి ఆయన స్థానంలో జనరల్ రోజయోచింగ్‌ను నియమించడం జరిగింది. ఈ సందర్భముగా చైనా పత్రికలు, ప్రభుత్వ ప్రతినిధులు సైనిక శిక్షణకంటే పార్టీ సిద్ధాంత ప్రచారానికే ఎక్కువ ప్రాధాన్యం కల్పించాలని ప్రకటించాయి.

కొంతమంది కేవలం సైనికశిక్షణకు సంబంధించిన విషయాలకే ప్రాధాన్యం యిచ్చి రాజకీయాల విషయం అశ్రద్ధ చెయ్యడం మూలంగా ఆధునికీకరణ కార్యక్రమంలో కొన్ని లోపాలు కన్పిస్తున్నాయని మార్షల్ గిహూలిహ్ విమర్శించారు. చైనా అధ్యక్షుని ఉత్తరువులు ఏఉద్దేశ్యంతో జారీఅయ్యాయో ఎవరికీ బోధపడడంలేదు.

పోచంపల్లిలో నీరా విక్రయశాలకు ప్రారంభోత్సవం

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8

మర్యాదపేరభాగా మంత్రి శ్రీ ఎం. అర్. అప్పారావు భూదాన్ పోచంపల్లి గ్రామములో 6 వ తేదీ నాడు, ఆంధ్రప్రదేశ్ ఖాదీ బోర్డు అధ్యక్షుడు నడుపుతున్న నీరా విక్రయశాలకు ప్రారంభోత్సవంచేశారు

నల్లగొండ జిల్లాలోవున్న రెవిన్యూ ఎక్సయిజు ఉద్యోగులు ఈ కార్యక్రమానికి హాజరయినారు.

ఖాదీ బోర్డు అధ్యక్షుడు నీరా విక్రయించుటకు అంటువ్యాధిగా హైదరాబాదు, సికింద్రాబాదులలో 20 నీరా విక్రయ కేంద్రాలను ప్రారంభించినట్లు నీరా అధ్యక్షుడు శ్రీ జి. నారాయణరావు తెలిపారు.

ఈ నెలలో జరగబోయే శాసనసభా సమావేశాలలోగా నీరా విక్రయానికి ఏర్పాటు చేయబడుతున్నది.

కాశ్మీరు వివాదసమరస పరిష్కారానికి ప్రధాని పాంపిడో ఆకాంక్ష

కరాచీ, ఫిబ్రవరి 8

కాశ్మీర్ వివాదముపై శాంతియుత పద్ధతులలో "సముచితమైన" పరిష్కారానికి జాము, ప్రభుత్వము కోరుతున్నదని ప్రధాని పోంపిడో నిన్న ఇక్కడ వక్కాణించారు.

ప్రపథమ పర్యాయము పాకిస్తాన్ సందర్శించిన ప్రధాని తమ గౌరవార్థం ఏర్పాటైన అనంతరం విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఈ విషయము తెలియజేశారు.

ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ కాశ్మీర్ వివాదము చాలా దురదృష్టకరమైనదనీ, ఇది దక్షిణ ఆసియాలో శాంతి ప్రయోజనాలకు భంగకారియని పాంపిడో అన్నారు.

కాశ్మీర్‌పై పాకిస్తాన్ విలేఖరులు అడిగిన అనేక ప్రశ్నలకు సూటిగా జవాబు చెప్పక శ్రీ పాంపిడో దొంకతిరుగుడు సమాధానాలు ఇచ్చారు.

ఈగోష్ఠికి కొద్ది క్షణాలు ముందే, శ్రీ అయూబ్, పాంపిడో ఒక సంయుక్త ప్రకటన జారీ చేశారు. కాశ్మీరు సమస్య ప్రాధాన్యతను వక్కాణిస్తూ, ఈసమస్య శాంతియుతముగా సముచిత పరిష్కారంతో పరిష్కారము అవవలెనని జాము ఆశాంక్షిస్తున్నట్లు వీరు పేర్కొన్నారు.

జాము కాశ్మీరు వివాదముపై భారత దేశములో చర్చలు జరపడం, జరపక పోవడం న్యూఢిల్లీ నాయకులపై ఆధారపడి ఉండగలదని పాంపిడో అన్నారు. భారతకు పాశ్చాత్య రాజ్యాల ఆయుధసహాయానికి పాకిస్తాన్ తెలిపిన అభ్యంతరము గురించి వ్యాఖ్యానించమని కోరగా ఆవిషయము జాము చర్చించలేదని ప్రధాని తెలియజేశారు.

చైనా-భారత తగాదాను ప్రస్తావించి, సరిహద్దు వివాదాలన్నీ శాంతియుతముగా పరిష్కారము అవాలనే తమ దేశము కోరుతున్నదని వారు అభిప్రాయపడ్డారు.

పోతే ఐక్యరాజ్యసమితి స్థాపనకు చైనా చేసిన సూచనపై వ్యాఖ్యానిస్తూ ప్రపంచములో అనేక ఐక్యరాజ్యసమితులు పనిచేయడము ఉపయోగకరమని అయన అన్నారు.

ఇండియా-ఫ్రాన్సు స్నేహ సంబంధాలు

దృఢతరం కావాలని ప్రధాని ఆకాంక్ష

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఇండియా-ఫ్రాన్సు దేశాల సంబంధాలు బాగా ఉన్నాయని, రాజకీయ ఇతర రంగాలలో ఇవి ఇంకా సన్నిహితం కాదలుస్తున్నాయని ప్రధాని పాంపిడో ఇక్కడ తెలిపారు. ఎనిమిది రోజులపాటు భారతదేశంలో పర్యటించడానికి పాంపిడో నేటి ఉదయం కరాచి నుండి ఇక్కడికివచ్చారు. ప్రపంచ సమస్యలు ముఖ్యముగా ఆసియా సమస్యలపై తాను భారత నాయకులతో చర్చ పడబుస్తున్నామన్నారు.

భారతదేశానికి ప్రధాని ప్రధానులు రావడం ఇదే మొదటిసారి. ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఆహ్వానిస్తూ పాంపిడో భారత దేశానికి రావడం ఉభయదేశాలమధ్య స్నేహసంబంధాలు దృఢతర కావాలనే వారి కాంక్షను వెల్లడిస్తున్నదన్నారు.

ప్రధాని శాస్త్రి కాక ఢిల్లీ మేయర్ కేంద్ర మంత్రులు, దౌత్య ప్రతినిధులు ప్రెంచి ప్రధానికి విమానాశ్రయంలో స్వాగతం చెప్పారు.

బేసిక్ శిక్షణ పొందే అధ్యాపకుల నిరాహారవ్రతం

—ఖిమ్మారులో

ఖిమ్మార్, ఫిబ్రవరి 8

బేసిక్ శిక్షణపొందుచున్న ఉపాధ్యాయులకు పూర్తి వేతనములిచ్చుటకై ప్రభుత్వం వహిస్తున్న ఉదాసీన వైఖరిపట్ల నిరసనగా ఈనెల 10 న బేసిక్ శిక్షణాలయము ఖిమ్మారు నందు సామూహికనిరాహారదీక్ష జూన నిర్వహించారు. పైదీక్షలో 100శాతం అందరికీ నిరాహార దీక్ష జూనుటకు కూడా తీర్మానించబడినది.

— —

జవహర్ జ్యోతి

మచిలీపట్టణం, ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం యాత్ర జరుపుతున్న జవహర్ జ్యోతి వచ్చే మే నెల 20వ తేదీనాటికి ఢిల్లీ చేరగలదు. అనాడే ప్రధానమంత్రి శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఢిల్లీలో అఖిలభారతీయ రాజకీయాల కేంద్రానికి ప్రారంభోత్సవం జరుపుతారు.

సైన్సు వస్తువుల ప్రదర్శన

నల్లగొండ, ఫిబ్రవరి 8

జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ పి. కె. కోటరామారావు జిల్లా సైన్సు ప్రదర్శనను ఏర్పాటు చేశారు. స్థానిక మున్సిపల్ పర్వస్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు శ్రీ డి. విశ్వనారాయణ యీ ప్రదర్శనకు ప్రారంభోత్సవం చేశారు.

18 పాఠశాలలు యీ ప్రదర్శనలో పాల్గొన్నాయి. హైస్కూలు విద్యార్థులకు వక్తృత్వ పోటీలు కూడా జరిగాయి.

దేశ రక్షణకు ఇండియా అణ్వస్త్రాలను తయారు చేయాలనే అంశముపై ప్రసంగాలు జరిగాయి. జిల్లా కలెక్టరు శ్రీ కె. బి. లాల్ సభకు అధ్యక్షత వహించారు. ఉపదేశాలతో కాకుండా అణ్వస్త్రాల సమస్య ప్రశాంతముగా ఆలోచించాలని శ్రీ లాల్ అన్నారు.

ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులిచ్చారు.

దేశ సమైక్యతకు హిందీ నిర్బంధం ప్రమాదకరం

తిరుపతి లాయర్‌ల హెచ్చరిక

తిరుపతి, ఫిబ్ర 8

అధికారభాషగా హిందీని బలవంతముగా రుద్దడంవల్ల స్థానిక బార్ అసోసియేషన్ వారు అధికేవణ తెలుపుతు నిన్న తీర్మానించారు. దేశ సమైక్యతకు యీ కార్యక్రమం ప్రమాదకరిగించగలదనియీతీర్మానంలో పేర్కొన్నారు.

రాష్ట్రంలో ఇంగ్లీషుభాషను కొనసాగించి రాష్ట్రప్రజల శ్రేయస్సుకు తోడ్పడాలని వారు ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

జాతీయఐక్యత దృష్ట్యా అధికార భాషగా ఆంగ్లం కొనసాగాలి

రేషనలిస్టుల మహాసభ తీర్మానం: రేడియో కార్యక్రమాలలో మత ప్రచారం తొలగించాలని సూచన

హైద్రాబాద్, ఫిబ్ర 8

అధికార భాషగా హిందీని ప్రవేశపెట్టడానికై కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న తొందరపాటు చర్యలవలన జాతీయ ఐక్యత భంగం వాటిల్లగలదనీ, అధికారభాషగా ఆంగ్లంస్థానాన్ని హిందీకాని, ప్రాంతీయభాషలు కాని ఆక్రమించగలస్థితి వచ్చేవరకు ఆంగ్లభాష అధికార భాషగా కొనసాగక తప్పదనీ అఖిలభారత రేషనలిస్టు సదస్సులో తీర్మానించారు.

ఈనెల 6,7 తేదీలలో యీ సభలు తర్కతీర్థ లక్ష్మణ శాస్త్రి జోషి అధ్యక్షతను వై.ఎం.సి.ఎ. హాలులో జరిగాయి.

సభను మద్రాసు మాజీమంత్రి శ్రీ ఎస్. రామనాథన్ ప్రారంభించారు.

మనది సెక్యులర్ స్టేట్ అయినప్పటికీ ప్రభుత్వ వ్యవహారాలలో మతైక ధోరణి సాగిపోతున్నదనీ ఈ ధోరణి ఆగిపోవాలని శ్రీ రామనాథన్ అన్నారు. హేతువాద దృష్ట్యా ప్రతి సమస్యను పరిశీలించాలని ఆయనఉద్బోధించారు.

శ్రీ లక్ష్మణశాస్త్రిజోషి తన అధ్యక్షోపన్యాసంలో హేతువాద ఉద్యమం ప్రారంభించి విప్లవంవాటినుంచి ఏ విధంగా పరిణామం చెందుతూ వచ్చిందో వివరించారు. మూఢ విశ్వాసాలు, వీరపూజ మొదలయినవి తొలగి ప్రజలలో హేతువాద దృష్టి ప్రబలినప్పుడే మన సమస్యలు సర్వాంగా పరిష్కారం కాగలవనీ రేషనలిస్టులు ప్రజలలో హేతువాద దృష్టి ప్రబలేదుకు కృషి చేయాలని అన్నారు.

ప్రొఫెసర్ ఎల్. సా రేషనలిజం యొక్క చరిత్రను, దాని తత్వశాస్త్రాన్ని వివరించారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ అవులసాంబశివరావు స్వాగతంచెప్పారు

శ్రీ ఎ. గోపాలకృష్ణమూర్తి, శ్రీ కిర్‌లోస్కర్, శ్రీ ఎన్.కె. ఆచార్య, శ్రీ ఇన్నయ్య శ్రీ రాజారెడ్డి, శ్రీ ఎస్.వి. బ్రహ్మం, శ్రీ వై. రామయ్య, శ్రీ ఎ.ఎల్. నరసింహారావు మున్నగువారు చర్చలలో పాల్గొన్నారు.

తీర్మానాలు

మన రాజ్యాంగం సెక్యులర్ స్వభావము గలదని ప్రధాని నెహ్రూ అనేకసార్లు వక్కాణించినా అయన మరణానంతరం రాష్ట్రపతి రాధాకృష్ణన్ బొంబాయిలో జరిగిన క్రైస్తవ మహాసభలో మనది (నాన్ కమ్యూనల్) మత స్వభావంలేని రాజ్యాంగమని పేర్కొనడంవిచారకరమనీ ఈవ్యాఖ్యానము వలన అనేక ప్రమాదాలు సంభవించే ప్రమాదం ఉన్నందున నెహ్రూగారి ఆశయమే దెబ్బతినే పరిస్థితి యేర్పడగలదనీ ఈసభ వారు హెచ్చరించారు.

శ్రీమతి ఇందిరా గాంధి ప్రొబేషనింగ్ మంత్రిణి అయినందుకు అభినందిస్తూ నెహ్రూ భావాలను ఆశయాలను నిలబెట్టేట్లుగా ఆకాశవాణికార్యక్రమాలను పద్ధతిని మార్చువేసే దుకు ఆమె కృషి చేయగలదని వీరు ఆశించినారు.

ఆకాశవాణి కార్యక్రమాలు మతగోష్ఠికి వేదిక అయినవనీ మత ప్రచారానికి ఆకాశవాణిని ఉపయోగించరాదని వీరన్నారు

పాఠ్యగ్రంథాలలో మత ప్రచారానికి సంబంధించిన పాఠాలను తొలగించి వేయాలనీ, సెక్యులర్ స్వభావానికి ఇలాంటిపాఠాలు విరుద్ధమనీ అన్నారు.

అణ్వస్త్ర యుద్ధాన్ని నివారించడానికి కృషిచేయాలని వెర్ట్రాండ్ రస్సెల్ చేసిన విజ్ఞప్తిని వీరు బలపరిచారు.

డి. కె. కార్వే, డా॥ కార్డిన్, డా॥ హార్డేన్ మరణాలపట్ల విచారం వెలిబుచ్చుతూ మరో తీర్మానం చేశారు.

నూతన కార్యవర్గం

కొత్త కార్యవర్గానికి శ్రీ ఎస్. రామనాథన్ అధ్యక్షుడుగాను, శ్రీ ఆవుల గోపాలకృష్ణమూర్తి, కిర్‌లోస్కర్‌లను ఉపాధ్యక్షులుగాను, శ్రీ అవుల సాంబశివరావును ప్రధానకార్యదర్శి, కోశాధికారిగాను, శ్రీ ఎన్.కె. ఆచార్యను సంయుక్త కార్యదర్శిగాను ఎన్నుకున్నారు.

డా॥ జి.ఆర్. దాల్వి, ప్రొఫెసర్ ఎ.బి. షా, శ్రీ లక్ష్మణ శాస్త్రి జోషి జి.డి. పరేఖ్ (బొంబాయి) మరో 10 మందిని కార్యవర్గసభ్యులుగాను ఎన్నుకొన్నారు.

శ్రీ వై. రాఘవయ్యను ఆంధ్రప్రదేశ్ శాఖ కన్వీనర్‌గా ఎన్నుకొన్నారు,

ప్రధాన కార్యాలయాన్ని మద్రాసు నుంచి హైద్రాబాద్‌కు మార్పు చేస్తూ నిర్ణయించారు.

శ్రీ వై. రాఘవయ్య వందన సమర్పణతో రెండురోజుల సభలు ముగిశాయి.

మహబూబ్‌నగర్ గంజ్ ప్రారంభం

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 8

స్థానిక లోయపల్లి రైల్వే గేటు సమీపంలోగల మైదానములో ఈనెల 4వ తేదీన స్థానిక స్వపరిపాలనాధికారి మాత్యులు శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య నూతన గుడీసు ప్రారంభించారు. ఈ కార్యక్రమసందర్భమున జరిగిన బహిరంగ సభకు పల్లెర్ల హన్మంతరావు (యం.పి.) అధ్యక్షత వహించారు. మహబూబ్‌నగర్ రంగమందిరములో సభా కార్యక్రమము ప్రారంభించబడినది. పురపాలకసంఘము పక్షాన అధ్యక్షుడు శ్రీ యన్. యన్. రంగయ్య మార్కెట్ కమిటి పక్షమున కె. రామయ్య గుప్త సన్మానపత్రములు సమర్పించారు.

జిల్లాపరిషత్తుఅధ్యక్షులు శ్రీ కె. కె. రెడ్డి మట్లాడుతూ ఆలపాటి వెంకట్రామయ్య లాంటి మహామహులచే ప్రారంభించబడుచున్న ఈ వ్యాపార కేంద్రము అదర్శకృషి గాంచి దేశమునకు హితము చేకూర్చగలదని తెలుపుతూ భవిష్యత్తులో ఏర్పడనున్న ఇచటి కాలేజీకు వ్యాపారుల సహకారం ఎంతయినా అవసరమని అన్నారు.

డి.సి.సి.అధ్యక్షులు శ్రీ రామచంద్రరావు కల్యాణ్ ప్రసంగిస్తూ పురోభివృద్ధి కార్యక్రమములో మహబూబ్‌నగర్ మున్సిపాల్టీవారు ఎంతో కృషి చేశారని అన్నారు.

లేఖావళి

అధికార భాషగా హిందీ ఉపయోగం

ఆర్యా,

మనకు స్వాతంత్ర్యము వచ్చి 20 సంవత్సరాలైనా మనకు ఒక జాతీయ భాష అంటూ లేకపోవడము మనకూ దేశానికీ చాలా తలవంపు. నానా జాతులు, భాషలు, కలబున దేశానికి నలుగురికి అర్థమయ్యేఒక భాషఅంటూ వుండటము, దేశానికి మనకు ఎంతో క్షేమము. ఇది అవసరము కూడా. రాజ్యాంగ ఆదేశ సూత్రాల ప్రకారం ఇన్నాళ్ళకు కేంద్ర ప్రభుత్వమువారు దేశానికంతటికి ఒక అధికార భాషగా హిందీని ప్రవేశ పెట్టడం అభినందనీయము. దేశ ప్రజలందరు నేటికి ఒక గమ్యానికి చేరుకోవడానికి అతి సులువైనమార్గము ఏర్పడింది.

హిందీ చదువనురాక, మాట్లాడిన అర్థంచేసుకొనని వారికి ఇది కొంత కష్టముగానేయున్నది. మన దేశములో ఎక్కువమంది హిందీ చదువడము రాకపోయినా మాట్లాడితే అర్థము చేసుకొనేవారున్నారు ఇది దేశాని కంతటికీ సంబంధించిన విషయమైనందున కొందరికి కొంత కష్టముగా ఉన్నా, అందరిలో కలసిరావడము ప్రతి భారతీయుని కనీస ధర్మము.

ఇంగ్లీషును అధికార భాషగా ఉంచడము మనభాషా సంస్కృతికి గొడ్డలిపెట్టువంటిది మనకు మన భాషలకుఉండే విలువలేమిటి? సుదీర్ఘమైన విదేశీ పాలనలో అణగారిన మన భాషా సంస్కృతిని వెలుగులోకి తేవలసిన మన విద్యార్థులు, హిందీ వారులు హిందీ అని తర్జుంయకొంటూ తమ కర్తవ్యాన్ని మరచిపోతున్నారు.

ఇదేమి "కాయ"భాష కాదుగదా దీనికొరకు ఇంత ఆలజడి ఎందుకు? కేంద్రప్రభుత్వము చేసిన తొందరపాటు చర్య ఏమున్నది. రేపటివారి కొరకై చేయవలసిన పనియేకదా. రామరాజ్ నాయర్ వంటి కాకలుదేరిన న్యాయకులు దూరదృష్టి లేకుండా భాషా విషయమై తొందరపాటు ప్రకటనలు చేయడము సమంజసముగా లేదు.

ఇట్లు

సి నర్సింలు

హైదరాబాదు

గ్రేడ్ 2 హిందీ పండితుల వేతనక్రమము

ఆర్యా!

పాఠశాలలోని గ్రేడ్ 2 హిందీ పండితులకు 1566 నెంబరు జి. ఓ. నను సరించి నూతన వేతన క్రమము-రూ. 100-5-150-నిర్ణయించుటకు ప్రస్తుతము అమలులోనున్న యోగ్యతలన్నిటినీ అంగీకరించుచూ విద్యాశాఖ డైరెక్టర్ గారు తి. 18-1-65 న ప్రొసీడింగ్సు ఇచ్చియున్నారు. ఆ ప్రొసీడింగ్సు ప్రకారం దక్షిణభారత హిందీ ప్రచార సభ, మద్రాసు, "రాష్ట్రభాషా విశారద" హిందీ ప్రచారసభ, హైదరాబాదు "భూషణ"మొదలైన యోగ్యతలలో ఒక యోగ్యత నూ, ఒక ట్రైనింగ్ యోగ్యతనూ కలిగియున్న హిందీ పండితులందరూ పై వేతన క్రమమును పొందుటకు అర్హులని స్పష్టము చేయబడినది.

గ్రేడ్ 2 హిందీ పండితులు ఉన్నత తరగతులలో 3 లేక 4 పీరియడ్లు పని చేయుచున్నూ వారికి రూ. 10 లు ప్రత్యేక వేతనము నివ్వవచ్చునని డైరెక్టరుగారు తి. 8-12-64 న మరియొక ప్రొసీడింగ్సు పొసగియున్నారు. పై రెండు ఉత్తరువుల ద్వారా ప్రస్తుతమున్న సందేహములను తొలగించి జి. ఓ. నెంబరు 1566 ప్రకారం హిందీ పండితులుపొందవలసిన ప్రయోజనములను త్వరలో పొందుటకు తోడ్పడిన విద్యాశాఖ డైరెక్టరుగారికి, హిందీ పండితులందరి పక్షమున హృదయ పూర్వకముగా కృతజ్ఞతను వెల్లడించుచున్నాను.

ఇట్లు

చావలి కోటేశ్వరరావు

ప్రధాన కార్యదర్శి

ఆంధ్రప్రదేశ్ హిందీ ప్రచారసభ.

మధ్యప్రదేశ్ అసెంబ్లీ సమావేశం

భోపాల్, ఫిబ్రవరి 8

రేపు ఇక్కడ ప్రారంభం కానున్న మధ్యప్రదేశ్ శాసనసభ బడ్జెటు సమావేశము రెండు నెలలపాటు జరుగగలదు.

శ్రీ పటాన్కరు ఫిబ్రవరి 11 వ తేదీన పదవీ విరమణ చేస్తున్నారు. అనాడే నూతన గవర్నరు శ్రీ కె. సి. రెడ్డి పదవీ స్వీకారం చేస్తారు.

పామాపురం గ్రామ పంచాయతీ కమిటీ పక్షపాత ధోరణ

జానంపేట, ఫిబ్ర 8

పామాపురం గ్రామములో ఆరు మాసాల క్రితం శ్రీ గాదం బాలయ్య అనువాతని గృహము కాలిపోయినది. ఈ విషయం కూడి అయినది. అయినా ఇట్టి దీదర్శక్తి పంచాయతీ ఎన్నికలలో తమ ప్రత్యర్థివర్గమునకు వోటు ఇచ్చాడనే కారణాన పంచాయతీ కమిటీవారు కొందరు పగలూని అతనికి ఇబ్బందులు కలిగిస్తూ నాటినుండి నేటివరకు శ్రీ బాలయ్య గృహపునర్నిర్మాణానికి అవకాశం ఇవ్వలేదని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

(స్వ. వి.)

హెచ్చరిక

కిర్లోస్కర్ యింజన్లు ఎక్కువ ప్రజాదరణ పొందుటవలన గిరాకీ హెచ్చుగుచున్నది. రైతులు వారి సొంత బాధ్యతల మీద ముందుగా ఆర్డర్లు ఈయవలసినదిగా కోరుచున్నాము.

మోసపు బుడిగల వర్తకులు నకిలీ యింజన్లను మంచి యింజన్లుగా చలామణి చేయుచున్నారు. అట్టి మోసముల పాలు గాకుండా యుండుటకు రైతులు కిర్లోస్కర్ యింజన్లను రిజిస్టర్డు డీలర్ల వద్దనే కొనవలసినదిగా హెచ్చరించుచున్నాము.

తెలంగాణాకు- సోల్ డిస్ట్రిబ్యూటర్లు

గుంటి అండ్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

సికింద్రాబాదు,



మరియు సెలెక్టు-బాలాజీ

ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు శ్రీనివాస్ - వరంగల్

4వ సంయుక్త వారం

విజయలక్ష్మి పిక్చర్స్

విజయసింహ

నిర్మాత సుందర్ లాల్ నహాతా-డూండి

తా: కాంతారావు, రాజశ్రీ, రాజనాల, సత్యనారాయణ, బాలకృష్ణ, ఎల్. విజయలక్ష్మి

జమ్ ఖుద్

పర్ కండిషన్, హైద్రాబాద్.

మనోహర్

సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-45, 6-15, 9-30.

మరియు

మార్కండేయ-వరంగల్.

ప్రభాత్-నిజామాబాద్

4వ దిగ్విజయ సంయుక్త వారం

శ్రీ వాణి ఫిల్మ్స్ వారి:

నాదీ ఆడజన్మే

నిర్మాత: ఎస్. వి రంగారావు

తా. ఎన్ టి. రామారావు, సావిత్రి, జమున, ఎస్. వి. రంగారావు.

కమల్-హైద్రాబాద్ ఆటలు: 2-30, 6-00, 9-30

అంజలి-సికింద్రాబాద్ ఆటలు: 2-15, 6-00, 9-30

మరియు రామా-వరంగల్. నాగేశ్వర్-కొత్తగూడెం.

—మూవీస్ (ప్రైవేట్) లిమిటెడ్ రిలీజ్.



హైద్రాబాద్-ఎ

బుధవారం ఫిబ్రవరి 10

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాతము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తిముక్తావళి, 7-00 తె-వా, 7-15 సంకీర్తన 7-30 టి.చౌడయ్య: వయొలిన్, 7-45 వై. సత్యనారాయణ: సితార్, 8-00 అం-వా. 8-15 లలిత సంగీతం: మల్లాది అన్నపూర్ణ, 8-30 టి.వి విశ్వనాథన్.

మ॥ 11-45 ఉన్నత పాఠశాలలకు, (ఉర్దూ). 12-15 హైద్రాబాద్ వివరి, 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే), 1-00 మహిళా సమాజం, 1-30 కుమార గంధర్వ, 1-40 హిం-వా, 1-50 తె-వా, 2-00 కన్నడ లోకలకు, 2-10 ఉ-వా, 2-30 ఎస్. ఎన్. రత్నజాకర్,

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-30 హైద్రాబాదు వివరి, 7-00 తె-వా, 7-15 హైద్రాబాద్ వివరి, 7-30 చిత్రకదంబం, 8-00 నాటిక (మద్రాస్ నుండి రిలే), 8-30 వై. సత్యనారాయణ: సితార్, 8-55 ప్రస్తుతాంశం, 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అంగ్లములో, 9-45 నాటిక (ఉర్దూ) 10-15 వై. సత్యనారాయణ: సితార్, 10-30 అం-వా.

హైద్రాబాద్-బి

89.42 మీ (3355 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎవరి 7-45 ప్రసారసమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

8-00 హైద్రాబాద్ ఎవరి.

42.02 మీ (7140 కిలోసై)

(హైద్రాబాద్ మాత్రమే)

మ॥ 11-45 కె.ఆర్, సుబ్బలక్ష్మి నటేశన్, 12-30 హైద్రాబాద్ ఎవరి, 1-300 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 1-40 హైద్రాబాద్ ఎవరి, 2-10 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైద్రాబాదు ఎవరి, 6-30 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైద్రాబాదు ఎవరి, 8-30 కె. ఆర్. సుబ్బలక్ష్మి నటేశన్, 8-55 హైద్రాబాద్ ఎవరి, 9-30 హైద్రాబాదు ఎవరి, 9-45 టి.వి. విశ్వనాథన్, 10-30 హైద్రాబాద్ ఎవరి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయము, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని: (హైద్రాబాదు నుండి రిలే), 6-55 సూక్తిముక్తావళి, 7-30 తె-వా, 7-15 చతురంగము 7-30 ఎమ్.ఎల్.వి.ఎస్. మహాలక్ష్మి, 8-00 అం-వా. 8-15 లలిత సంగీతము (హైద్రాబాదునుండి రిలే), 8-30 హైద్రాబాద్ ఎవరి.

మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 మహిళా సమాజము (హైదరాబాద్ నుండి రిలే), 1-30 లలిత సంగీతము: జి. బాబూరావు, 1-40 హిం-వా, 1-50 తె-వా.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 ప్రస్తుతాంశము, 6-20 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సరసవినోదిని, 7-45 హిందీ సాహిత్యకోమునీ ప్రేమ్‌చంద్ శతదేన్, ప్రసంగము, (హిందీ), 7-55 విరామ సంగీతము, 8-00 నాటిక, 8-30 ఫిల్మ్ సంగీతం,

దేవరకొండ నీటి సరఫరా పథకం:

ప్రాంతీయ సంఘంచే రు.8 లక్షల మంజూరు

దేవరకొండ, ఫిబ్రవరి 8

దేవరకొండలో నీటి సరఫరా పథకమునకై గ్రామ పంచాయతీకి తెలంగాణా ప్రాంతీయ కమిటీ (8) లక్షల రూపాయలు అప్పును ఇచ్చుటకు అంగీకరించినదని శ్రీ పి. పర్వతరెడ్డి ఎ.ఎల్.ఎ మా నిమిత్తానికి తెలియజేశారు.

దేవరకొండ తాలూకా లోని తూర్పు పల్లి, పడమటిపల్లి, వావిళ్లకోల్ గ్రామాలకు వ్యవసాయ నిమిత్తము విద్యుచ్ఛక్తి సరఫరా చేయుటకు విద్యుచ్ఛక్తి శాఖవారు సర్వేచేశారు.

ప్రాథమిక పాఠశాల నెం.1లో శ్రీ పఠాన్ ఖాన్ రిపబ్లిక్ దినోత్సవము నాడు జండావందనము చేశారు శ్రీ సయ్యద్ హుసేన్ విద్యార్థులకు మిఠాయి, పుస్తకములు పంపిణీ చేశారు.

పరిశ్రమలు పెరిగితేనే తలసరి ఆదాయం పెరుగుదల సాధ్యం

ముఖ్య మంత్రి ప్రకటన

హైద్రాబాదు, ఫిబ్ర 8

కృషియ ప్రణాళిక ఆసాంతానికి జాతీయాదాయం 25 శాతం అభివృద్ధి పెరుగుతుందనగా తలసరి ఆదాయం 888 రూపాయలు కానున్నదని. అయితే యీ రాష్ట్రంలో జాతీయాదాయం 18 శాతం, తలసరి ఆదాయం 888 రూపాయలు కానున్నదని ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి ఇటీవల ఒక సభలో అన్నారు.

రెండవ ప్రణాళిక ఆసాంతానికి తలసరి సగటు ఆదాయం ఎంత వున్నదో ఆంధ్రప్రదేశ్‌లో తలసరి సగటు ఆదాయము మూడవ ప్రణాళిక ఆఖరు నాటికి అంత వుండగలదని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం కృషిలో ఎలాంటి లోపమూ లేదనీ, ప్రథమ పంచవర్ష ప్రణాళికలో ప్రభుత్వ రంగంలో 28 శాతం పెట్టుబడి వుండగా, రెండవ ప్రణాళికలో 27 శాతం వున్నదనీ, మూడవ ప్రణాళికలో 34 శాతం వున్నదనీ ఆయన అన్నారు.

ఇతర రాష్ట్రాలలోకన్నా కేంద్ర పైవేటు రంగాలలో పెట్టుబడి తగినంతగా లేదని ముఖ్యమంత్రి అన్నారు.

తృతీయ ప్రణాళికలో ఆంధ్రప్రదేశులో పైవేటురంగం పెట్టుబడులు 178 కోట్లు అనగా దేశంలోని మొత్తం పైవేటురంగం పెట్టుబడులలో 4.2 శాతం మాత్రమే వున్నది.

పైవేటుర గుపెట్టుబడుల పెంచడానికి అనువైన వాతావరణం కల్పించే కార్యక్రమ రాష్ట్ర ప్రభుత్వంమీదనున్నా యీ విషయంలో కేంద్ర ప్రభుత్వం పైభరికూడా పైవేటురంగం దృక్పథాన్ని నిర్ణయించగలదని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు పెరిగితే, పైవేటు రంగములో పరిశ్రమలు పెంచడానికి ప్రోత్సాహం లభించదని శ్రీ రెడ్డి తెలిపారు.

ఉద్యోగావకాశాలు కూడా పెరిగేవి, రాష్ట్ర ఆదాయం కూడా పెరిగి వుండేది. ఆదేవిధంగా అప్పులు తలసరి ఆదాయం కూడా పెరిగివుండేదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధి

మాస్కో, ఫిబ్రవరి 8

సోవియట్ కమ్యూనిస్టు పార్టీ ప్రథమ కార్యదర్శి బ్రెజ్‌నేవ్ ఇచ్చిన సమాచార ప్రకారం భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి కలువగలరు.

రేపు నెహ్రూ స్మారక ప్రదర్శన ప్రారంభోత్సవ సందర్భంగా శ్రీమతి గాంధి ఇక్కడికి రానున్నారు. వీరు సోవియట్ విదేశాంగమంత్రి అండ్రీగ్రోమికో, విదేశాలలో సాంస్కృతిక సంబంధాల కమిటీ చైర్‌మెన్ రోమనోవ్‌స్కి గూడా వీరు కలుస్తారు. శ్రీమతిగాంధి ప్రసిడెంట్ మిక్రోయాన్‌ను గూడా కలువదలుస్తున్నారు.

వసంత పంచమి స్నానాలు

అలంపూరు, ఫిబ్ర 8

నిన్న వసంత పంచమి సందర్భాన యిక్కడి సంగంలో చుట్టు ప్రక్కల జిల్లాలనుండి వచ్చిన అయిదులక్షలమంది యాత్రికులు నదీస్నానం చేశారు. ప్రార్థనలు కూడ చేయబడినవి.

8-45 వాద్య బృందం, 8-55 ప్రస్తుతాంశము, 9-00 అం-వా, 9-25 విరామ సంగీతం, 9-45 లలిత సంగీతము: జి బాబూరావు. 10-00 ఎమ్. ఎల్.వి ఎస్. మహాలక్ష్మి. 0 8. అం-వా.

రాజకీయ జీవితంలో దౌర్జన్యాలపట్ల భావే ఆందోళన

హార్థాగంజ్, ఫిబ్రవరి 8

ప్రధాన్ సింగ్ కైరాన్ హత్యలాంటి విధారకరమైన విషయము దౌర్జన్యం హిసాకాండ యన రాజకీయజీవితంలోకి ప్రవేశించడము తీవ్ర ఆందోళన కలిగిస్తున్నదని ఆచార్య వినోబాభావే కైరాన్ హత్యపై వ్యాఖ్యానిస్తూ అన్నారు.

అధ్యక్షుడు కెన్నెడీ హత్యరు యీ సందర్భంలో ప్రస్తావించి, అణ్వస్త్రాలకన్నా, సహనాయమైన ఆయుధాలు మరింత ప్రమాదకరమని భావే అన్నారు.

సాంఘిక రాజకీయ సమస్యల పరిష్కారానికి సాంప్రదాయమైన ఆయుధాల ప్రయోగాన్ని విరమించేందుకు కృషిచేయాలని భావేఅన్నారు. ప్రజల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవమేనని అయితే దౌర్జన్యములో అసంతృప్తిని తొలగించాడానికి మార్గము కాదని ఆయన అన్నారు అహింస ఒకటే దీనికి విరుగుడని భావేఅన్నారు.

రైలు-రోడ్డు రవాణాకు ఉపయోగపడే వాహనం

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

రైలు-రోడ్డు రవాణాకు ఉపయోగపడే కొత్తరకం ట్రైయిలర్‌ను వాన్‌డూర్నే అనే డచ్ మోటారు కంపెనీవారు తయారుచేశారు. దూర ప్రాంతాలకు సరుకులు చేరవేయడానికి అనువుగా దీనిని ఆధిలో ఫ్రైంచివారు కనుగొన్నారు దీనివల్ల పెక్కు ప్రయోజనాలు వున్నాయి. ప్రస్తుతం ఇది విరివిగా వాడకములో వుంది. ఈ ట్రైయిలర్‌ను స్టాండర్డు ట్రాక్టర్లతో లాగించవచ్చు. ఈ ట్రైయిలర్‌ను ఒక ట్రక్కుమీద ఎక్కించి రవాణాచేస్తారు. ఈ ట్రాక్కులను కూడా ప్రత్యేకంగా, అవసరమైనంత బాగా వుండేటట్టు తయారుచేస్తారు. దీని ఈట్రక్కు ద్వారా రైలుమీద దూర ప్రాంతాలకు చేరుతుంది. అవసరమైనచోట దానినిదింపి. ట్రాక్టరుతో తీసుకపోతారు ఈ ట్రైయిలర్ పొడవు 34 అడుగులు వెడల్పు 7.7 అడుగులు, వాహకశక్తి 57.110 పౌనులు.

కరీంనగరు ముస్లిం ఎండోమెంట్సు బోర్డు

కరీంనగరం, ఫిబ్రవరి 8

ప్రభుత్వము చే ఇటీవల నియమించబడిన "కరీంనగరం డిస్ట్రిక్టు ముస్లిం ఎండోమెంటులోర్డు" సభ్యులు శ్రీఖాజీ బషీరొద్దీన్, శ్రీహాసం సదయ్యద్ వకి యొద్దీన్, శ్రీ ఇబ్రాహీ ఖలీల్, శ్రీ మీర్ మసూదలీ, శ్రీ సయ్యద్ నూరొద్దీన్ శ్రీ షేక్ సాలి, మౌల్వీ అబ్దుల్ అలీ, శ్రీ సయ్యద్ జాకరలీ (గంధి రావుపేట), శ్రీ ఖాజీ మహమ్మద్ నూరొద్దీన్ (మడిపెల్లి-సుల్తానాబాదు తాలూకా), శ్రీ హాకీం ఇఫ్రీ యాబ్ ఖాన్ (పెద్దపల్లి), శ్రీ అజీజుర్రహమాన్ (జగిత్యాల్) ఇటీవలకరీ నగరములోసమావేశమై శ్రీ హాకీంసయ్యదు వకియొద్దీన్‌ను అధ్యక్షునిగ ఎన్నుకున్నారు. ఈ సమావేశమునకు మొత్తము 11 మంది సభ్యులు హాజరైనారు.

కైరాన్ హత్యవల్ల పంజాబు బీదదైంది

విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

ఉక్కులాంటి దృఢమైన ఆకృతిలో పట్టుదల అపూర్వ ధైర్య విశ్వాసాలు గలవ్యక్తి ప్రతాపసింగ్ కైరాన్ అని కేంద్ర విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ స్వర్ణసింగ్ వర్ణించారు. పంజాబ్ ముఖ్యమంత్రికి పంపిన సంతాప సందేశములో కైరాన్ హత్యవల్ల పంజాబ్ బీద దైపోయిందని పట్టపగలు గాండ్ ట్రాక్ రోడ్డుపై ఈహత్య జరుగడము చాలా ఘోరమైన విషయమని వీరు తెలిపారు. దోషులను పట్టి శిక్షించడం ద్వారా శాంతిభద్రతలు గౌరవింపబడగలవని ప్రభుత్వము హింసా చర్యలు సహింపలేదని అన్నారు.

స్వర్ణసింగ్ శ్రీమతి కైరాన్‌కు గూడా సంతాప సందేశాన్ని పంపారు.

అధికార భాషపై తొందరపాటు ప్రమాదకరం

డాక్టరు గోపాలరెడ్డి సలహా

హైద్రాబాదు, ఫిబ్రవరి 8

దేశంలోని అధిక సంఖ్యాకులు మాట్లాడుతున్న హిందీ ప్రజాదరణ పొందుతున్నదనీ, ప్రభుత్వ సహాయం వున్నా లేకపోయినదానికి ఆదరణ పెరిగిస్తున్నదనీ, అయితే హిందీ ప్రచారకులు, కేంద్ర ప్రభుత్వము కూడా దక్షిణాది ప్రజలలో భయసందేహాలు కలిగే విధంగా ప్రవర్తించరాదని డాక్టర్ బెజవాడ గోపాలరెడ్డి నేడిక్కడ అన్నారు. ఉత్తరాది ప్రజలు దక్షిణాది భావాలను గౌరవించాలని ఆయన సూచించారు.

ఆంధ్రదేశ్ సాహిత్య అకాడమీ ఏర్పాటుచేసిన హిందీ రచయితల గోష్ఠిలో డాక్టర్ గోపాలరెడ్డి ప్రసంగించారు.

ప్రొఫెసర్ వి. కె. గోకుల్ సభకు అధ్యక్షత వహించారు.

రాష్ట్రపతి రాధాకృష్ణ, ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ ప్రధాని శాస్త్రి ముగ్గురు సందేశాలు పంపించారు.

ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్ ప్రభుత్వాలు కొందరు విద్యార్థులను ఆంధ్ర మద్రాసు విశ్వవిద్యాలయాలకు పంపి తెలుగు తమిళ భాషలు నేర్చుకొనేట్లు చేయాలని ఆయన సూచించారు.

వీరో ఒకరోజున జాతీయ భాషను రూపొందించక తప్పదనీ, అది హిందీ కాక తప్పదనీ శ్రీ గంగాశరణ్ సిన్హా గోష్ఠికి పారం భోత్సవం చేస్తూ అన్నారు.

శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించటానికి ఆంగ్ల భాషను నేర్చుకోక తప్పదని ప్రొఫెసర్ గోఖలే అన్నారు.

శ్రీ ఎల్. ఎన్ గుప్త స్వాగతం చెప్పారు.

అఖిలభారత విద్యుచ్ఛక్తి గ్రిడ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

అఖిలభారత విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పరచటానికి దేశంలోని అయిదు ప్రాంతీయ గ్రిడ్‌లను విద్యుచ్ఛక్తి పంపిణీ వ్యవస్థలను కట్టుదిట్టముగా పనిచేయాలని, ఎక్కువ పొట్టెన్షియల్ కలిగినగల ట్రాన్స్‌మిషన్ లైనులను నిర్మించాలని, ఈ రెండిటిలో మొదటి కార్యక్రమమును నాల్గవ ప్రణాళికాకాలములో పూర్తిచేయటానికి కేంద్ర విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ కృషిచేయగలదని కేంద్ర నీటిపారుదల, విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ కె. యల్ రావు నిన్న పత్రికా విలేఖరులకు చెప్పారు.

ప్రస్తుతము దేశంలోగల ట్రాన్స్‌మిషన్ లైనులు 220 కిలోవాట్ల వోల్టేజిని మాత్రమే భరించగలవని, వాటి శక్తిని 400,700 కిలోవాట్లు వోల్టేజి వరకు పెంచవలసి వుంటుందని, ఈ విషయమై భారతదేశ పరిస్థితులలో ఈ లైనులు ఏ విధంగా పనిచేయగలవో నిర్ధరించటానికి పరిశోధనలు జరుపబడుచున్నాయని శ్రీ కె. యల్. రావు చెప్పుకొచ్చారు.

ఈ రెండు కార్యక్రమాలు పూర్తి చేయబడడములో అయిదవ ప్రణాళికాకాలములో అఖిలభారత విద్యుచ్ఛక్తి గ్రిడ్ ఏర్పడి, విద్యుచ్ఛక్తి విషయములో మన చిక్కులన్నీ తీరిపోగలవని కేంద్ర మంత్రి ఆశాభావం వ్యక్తపరిచారు.

కర్నూల్ పట్టణ మహిళా కాంగ్రెసు సమావేశం

కర్నూల్, ఫిబ్రవరి 8

కర్నూలుపట్టణ మహిళా కాంగ్రెస్ కమిటీవారు శ్రీమతి వి. రామానుజమ్మనాయుడు అధ్యక్షతన కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యాలయములో సమావేశం జరిపారు.

కేంద్ర ఉక్కుగనుల మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి అల్లుడు శ్రీ చల్లా రామభూపాలరెడ్డి తరపున ప్రచారం చేసేందుకు ఫోన్ నియోజకవర్గానికి 25 మంది మహిళా కాంగ్రెసు కార్యకర్తలను పంపాలని ఈ సమావేశం నిర్ణయించింది.

రాష్ట్ర శాసనసభకు శ్రీ నీలం సంజీవరెడ్డి రాజీనామావల్ల ఫోన్ నియోజకవర్గంలో ఈ ఉపఎన్నిక అవసరమైంది.

సదాశివపేట మండల కాంగ్రెసు సమావేశం

సదాశివపేట, ఫిబ్రవరి 8

ఇటీవల నెహ్రూ అమాత్యులగు శ్రీ మాకల రామచంద్రారెడ్డి రాకసందర్భమున స్థానిక మండల కాంగ్రెసు అధ్యక్షులగు శ్రీ గడీల మల్లయ్య ఆధ్వర్యమున శ్రీ పి. రామచంద్రారెడ్డి యం. యల్. ఏ సహకారముతో స్థానిక గాంధి భవనము యందు మండల కాంగ్రెసు కార్యకర్తల సమావేశము ఏర్పాటు గావింపబడెను.

ప్రాంతీయ భాషల్లో పాఠ్యగ్రంథాల ప్రచురణ అవశ్యకత

రాష్ట్రప్రభుత్వాలకు కేంద్రం సూచన

జామ్‌నగర్, ఫిబ్రవరి 8

ఉన్నత విద్యాభ్యాసములో ఉపయోగార్థము పాఠ్యగ్రంథాలను, నిఘంటువులను ప్రాంతీయ భాషలలో ప్రచురించాలని కేంద్ర ప్రభుత్వము రాష్ట్రప్రభుత్వాలకు సలహా ఇచ్చినట్లు కేంద్ర విద్యాశాఖ ఉపమంత్రి శ్రీ భక్తదర్శన నిన్న శిశువిహార్ హిందీ హైస్కూలు వార్షికసభలో ప్రసంగిస్తూ తెలిపారు.

ఈ గ్రంథాల ప్రచురణకయ్యే ఖర్చులో కేంద్రము కొంత వాటా భరించగలదని శ్రీ భక్తదర్శన్ అన్నారు. గుజరాత్‌కు ఇందుకోసము 12 లక్షల రూపాయలు ఎప్పటికప్పుడే మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు.

ప్రాంతీయ భాషల అభివృద్ధికి ప్రోత్సాహమిచ్చేందుకు కేంద్రము పూనుకొంటున్నా, హిందీ జాతీయ భాషగా పైనున్న తత్వరలో చేయాలని కూడా కేంద్రము భావిస్తున్నట్లు ఆయన తెలిపారు. జాతీయ సమైక్యత కోసము హిందీ జాతీయభాష కావడం అవసరమని ఆయన అన్నారు.

గుజరాత్ పి.సి.సి ఉపాధ్యక్షురాలు శ్రీమతి మనులాడావే సభకు అధ్యక్షత వహించారు.

కార్మిక విద్యా కేంద్రాల అవశ్యకత

మంత్రి సంజీవయ్య వివరణ

ధన్బాద్, ఫిబ్ర 8

కార్మికుల సహకారంలేనిదే జాతీయాభివృద్ధి సాధ్యంకాదనీ, కార్మిక విద్యా కార్యక్రమాలు కొనసాగడం అవసరమని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య అన్నారు.

ధన్బాద్ కార్మిక విద్యాకేంద్రంలో శిక్షణపొందిన కార్మిక ఉపాధ్యాయుల స్నాతకోత్సవసభలో మంత్రి ప్రసంగించారు కార్మికోద్యమంలో తనపాత్రను గురించి, పరిశ్రమల్లోను, దేశంలోను కార్మికసంఘం పాత్రను వహించాలి అనే విషయాలను కార్మికులు తెలుసుకోవాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

1958లో చిన్నస్థాయిలో, కేంద్ర కార్మిక ఉద్యోగ మంత్రిత్వశాఖ ప్రారంభించిన కార్మిక విద్యాపథకం నేడు 24 ప్రాంతీయ కేంద్రాల్లో నడుస్తున్నది. 180 లక్షల మందికి శిక్షణ లభించింది. అయినా ఇంకా అనేక పరిశ్రమలలోని కార్మికులకు శిక్షణ లభించవలసివున్నదని శ్రీ సంజీవయ్య అన్నారు.

కార్మికులకు సమ జనమైన జీతాలు లభించేట్లు చేయడమేకాక, ఈ సంస్థలు తమవేనన్నభావం వారికృషికి తగిన ఫలితం లభించగలదని విశ్వాసం వారిలో కలిగేట్లు చేయాలని శ్రీ సంజీవయ్య అన్నారు.

రష్యా-ఇండియా ఆర్థిక సహకారం

హైద్రాబాద్, ఫిబ్ర 8

రష్యన్ భాషాసంఘం ఆధ్వర్యాన యీ నెల 10వ తేదీన ఇండో-సోవియట్ ఆర్థిక సహకార ఉత్సవం జరుగుతుంది. పదేళ్ళనుంచి సాగుతున్న యీ సహకారానికి ప్రశంసలు తెలిపేందుకు ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేశారు

కాలేజి, సాలార్ జంగ్ హాలులో నేటి సాయంత్రం 5-30 గంటలకు రక్షణమంత్రి శ్రీ బి. వి. గురుమూర్తి ప్రారంభోత్సవం చేస్తారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో రష్యన్ భాషా ప్రొఫెసర్ విటలి మార్టిల్, సింధియా ప్రాజెక్టులోని రష్యన్ ఇంజినీర్ ప్రసంగిస్తారు.

గ్రంథాల ప్రదర్శన, ఫిలిమ్ ప్రదర్శన కూడా జరుగుతాయి.

సోర్ట్సు విలేఖరిపట్ల పెన్నిసు కమిటీ అధికారి ప్రవర్తన

హైద్రాబాద్, ఫిబ్రవరి 8

అఖిలభారత హాకీకోర్టు పెన్నిస్ ఛాంపియన్‌షిప్ కమిటీ అధికారి ఒకరు స్థానిక స్పోర్ట్సు విలేఖరిపట్ల ప్రవర్తించినవైఖరికి ప్రెస్‌రిపోర్టర్సుగిల్డుసాధారణసమావేశం నిరసనతెలియచేసింది. ఆ అధికారి విలేఖరిని దుర్భాషలాడినందుకు ఆయనను ఖండించి వెంటనే క్షమాపణకోరాలని వీరన్నారు.

గిల్డు అధ్యక్షుడు శ్రీ సి. ఎస్. నాయుడు సభకు అధ్యక్షత వహించారు.

ఆగ్నేయాసియా పరిణామాల పట్ల ఇండియా ఆందోళన

అమెరికా, రష్యా కు ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

ఆగ్నేయాసియాలోని పరిణామాలు ఇండియాకు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయనీ, శాంతికి భంగం కలిగించే చర్యలకు దిగవద్దని ప్రధాని లాల్ బహద్దూర్ శాస్త్రి నేడు అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు, రష్యా ప్రధాని కొసిగిన్‌కు విజ్ఞప్తి చేశారు.

అంతర్జాతీయ వాణిజ్య మండలి సమావేశంలో శాస్త్రి ప్రసంగించారు, గత రెండు రోజులోను, ఉత్తర వియత్నాంలో సంభవించిన పరిణామాలను ప్రస్తావించి శాస్త్రి పై విజ్ఞప్తి చేశారు.

దెబ్బపైదెబ్బ....

కరీంనగర్, ఫిబ్ర 8

ఇక్కడికి సమీపానగల మానేరునది బ్రిడ్జివద్ద అలుగునూర్ రోడ్డుపై వెళ్లుచున్న ట్రాక్టర్ ఒకటి ప్రమాదవశాత్తు ఒక బాలునికి ఢీకొనగా అతను గాయాలకు గురియైనాడు.

గాయాలు తగిలిన ఈ అయిదు సంవత్సరాల బాలుని రిక్షాలో అసుపత్రికి తీసుకువెడుచుండగా ఎదురుగా వేగంగా వచ్చుచున్న ఒక సైకిల్ ఆ రిక్షాకు ఢీకొని గాయాలు మరికొంత తీవ్రమైనవి. ఈ బాలుని కరీనగర్ ఆస్పత్రిలో చేర్పించారు. (స్వ. వి)

వెనుకబడిన దేశాలపట్ల పురోగామిదేశాల బాధ్యత

భరత్‌రామ్ సూచన

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

వెనుకబడిన దేశాలలో అభివృద్ధి చెందిన దేశాలు ఎగుమతులపై ఎలాంటి ఆటంకం విధించకుండా సంయుక్తంగా పెట్టుబడిపెట్టి పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని అంతర్జాతీయ వాణిజ్య మండలి 20వ మహాసభ అధ్యక్షుడు శ్రీ భరత్‌రామ్ విజ్ఞప్తి చేశారు.

వెనుకబడిన దేశాలకు అభివృద్ధి చెందిన దేశాలకుమధ్యవున్న వ్యత్యాసాలను ప్రస్తావించి వెనుకబడిన దేశాలలో అభివృద్ధికి అనేక అవకాశాలున్నాయని శ్రీ భరత్‌రామ్ అన్నారు.

ఇలాంటి అభివృద్ధికివున్న అవకాశాలవల్ల స్వదేశ పెట్టుబడులు లాభసాటిగా సాగేందుకు అనువైన వాతావరణం వున్నదని ఆయన అన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం, ఆర్థిక పెట్టుబడి, వాణిజ్యం మొదలయిన అంశాలన్నిటిలోకూడ అభివృద్ధి ఉన్నదనీ, దేశఅభివృద్ధికి ఇవన్నీ అవసరమేనని, వాటిని విడదీయడానికి వీలులేదని శ్రీ భరత్‌రామ్ అన్నారు.

మద్రాస్‌లో విద్యార్థుల నిరాహార దీక్ష

హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భముగా

మద్రాస్, ఫిబ్ర 8

నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన 885 మంది విద్యార్థులు నేడు తరగతులకు హాజరుకాకుండా కళాశాలల ఆవరణల్లో నిరాహారదీక్ష ప్రారంభించారు. హిందీ వ్యతిరేక ఆందోళన సందర్భంలో కళాశాలలను పదిరోజులుమూసివేసి, తిరిగినేడు తెరిచారు.

మూడు కళాశాలల్లో విద్యార్థులు పూర్తిగా తరగతులను బహిష్కరించారు. మిగిలిన వాటిలో కొందరు మాత్రం హాజరయినారు.

మహిళా విద్యార్థినులుమాత్రము తరగతులకు వచ్చారు. నగరములో ఎలాంటి సంఘటనలు జరగలేదనీ, ప్రశాంత పరిస్థితి వున్నదనీ పోలీసు కమీషనరు శ్రీ సింగరవేలు విలేఖరులతో అన్నారు.

హిందీయేతర ప్రాంతాలవారి శ్రేయస్సుదృష్ట్యా ఇంగ్లీషును కేంద్ర అధికార భాషగాను, రెండుభాషగాను చేయాలని అనే బిల్లులోని డి. ఎం. కె. ప్రతిపక్ష నాయకుడు శ్రీ నెడున్‌చెలియన్ అన్నారు.

రాజ్యాంగంలో దీనిని పొందుపరచాలనీ, ఇది జరగనిదే హిందీయేతర ప్రాంతాలవారు ప్రధాని మాటలను కాని, మద్రాసు ముఖ్యమంత్రి పామీలమాని విశ్వసించలేరని ఆయన అన్నారు.

5 వేల పౌన్లకు చర్చిల్ సాహిత్య బహుమతి

బ్రిటిష్ ప్రచురణ సంస్థపై ఏర్పాటు

లండన్, ఫిబ్రవరి 8

సర్ విన్‌స్టన్ చర్చిల్ స్మారకార్థం పౌ 5,000 లు చేసే సాహిత్య అవార్డును శ్రీ నైజెల్ అబీలో అనే బ్రిటిష్ గ్రంథ ప్రచురణ సంస్థ ఏర్పాటుచేసినది.

విన్‌స్టన్ స్పెన్సర్ చర్చిల్ అవార్డు అని దీని పేరు. ఇంత ఎక్కువ మొత్తం బహుమతిని ఇంగ్లీష్ ప్రచురణ సంస్థ వేరే ఇతరత్రా ఏర్పాటు చేయలేదు. ఇంగ్లీష్ మాట్లాడే వారి చరిత్రకు సంబంధించిన ఏదో ఒక అం

లేఖావళి:

ప్రభుత్వ ముద్రణాలయ సిబ్బంది యుక్తులు

ఆర్యా!

ఆంధ్రప్రదేశ్ అవతరణ తదుపరి కర్నూలు ముద్రణాలయ సిబ్బందిని హైదరాబాదుకు రప్పించి వారి వారి హోదాలు, నియమాలు చట్టాల ప్రకారం రెండు ఎస్టాబ్లిష్ మెంటులనే టి వరకు వేరుగా పెట్టి పాంశికంగా ముద్రణాలయ కార్యక్రమమును, ఉత్పత్తిలో పెంపుచేయాలనే దృష్టిలో రెండవ మిషను గూడ ఆచరణలో పెట్టివారు-కాని ప్రభుత్వం చేసిన పథకము సర్వవిధాలా దెబ్బతిన్నది నేడు కూలాలతల ఆదాయపు పని పోయినేటు ప్రెస్సువారికి ఇస్తూ కార్మికులకు పనిలేకుండా చేయుట ప్రభుత్వానికి భారమయినది. హైదరాబాదు ముద్రణాలయ ఎస్టాబ్లిష్ మెంటులోని కూలీలపై కర్నూలు ఉద్యోగులను ప్రమోషన్లతోను, నియామకాలతోను లాభపొందించే ఉద్దేశము ఒకటే పరైక భావకతో ప్రస్తుత్వము ముద్రణాలయ కార్మికనిర్వాహక వర్గం పనిజరుపుటవల్ల హైదరాబాదులోని సీనియర్ మరియు సాంకేతిక నిపుణులని పేరుపొందిన వర్గమంతా నిరసన తెలపడానికి నిర్ణయము గైకొన్నది.

పై అన్యాయము జరుగుటయే కార్మికనిర్వాహక విభాగమం యొక్క ఉద్దేశమని నేటి తెలుగైనందున కార్మికులలో భయాందోళనలు పెరుగుతూ ఉన్నవి.

ఇండస్ట్రియల్ సెటిల్ మెంటు యొక్క సవరణలను చూపుతూ ప్రభుత్వ ముద్రణాలయ ఉద్యోగులే కాకుండా అడ్మినిస్ట్రేటివ్ పాలసీన్నీ కార్మికులకు అన్యాయము చేయుటకు పూనుకుంటుగా మారినది.

ప్రభుత్వ ముద్రణాలయ భవనము పక్కన పురాతన ఉత్సవము 14 సంవత్సరాల 64 తేదీన ప్రభోధంగా జరిపినారు కాని నేటివరకు నిర్మాణ కార్యక్రమం ప్రారంభంకాలేదు. రెండవమిషన్లో నియమించిన కార్మికులను స్థాయీ పరచడానికి ఆలస్యంచేశారు. ఓవర్ టైమ్ కంపెన్సేటరీ అలవెన్సు ముద్రాసు ప్రెస్సువారిది ఇస్తామని వాగ్దానంచేసి సెకండ్ షిఫ్టుపెట్టి వాలుగు సంవత్సరాలైనవి నేటివరకుపనిమియూ తేలలేదు. యల్.పి.టి. డిప్లోమా హోల్డర్లను ముఖ్యమైన స్థానాలలో నియమించి ఉత్పత్తికి దెబ్బతీసిన కారణము మను గ్రహించకుండా సీనియర్లను బలపరచకుండా వారికి ప్రోత్సాహం కల్పించనందువల్ల కార్మికులయందు గొప్పఅలజడినిశాంతి బలిపోయినది. స్పెషల్ రూల్సును ఆచరణలో పెట్టలేకున్నారని విని దానికివ్యతిరేకంగా సంఘము ద్వారా నిరసన తెలిపి దానిని దద్దు పరచాలని చెప్పబడింది.

ప్రభుత్వము ఈ విషయాలన్నింటిని రికీలించి తగుచర్యలు గైకొనగలదని ఆశించుచున్నాను.

ఇట్లు
యస్.కె.వి.గుప్త
హైదరాబాదు (ప్రధాన కార్యదర్శి, ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల సంఘం)

శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయుల వేతనాలు

ఆర్యా!

1964-65 సంవత్సరము తెలంగాణ శిక్షణోపాధ్యాయుల యొక్క ఇబ్బందులను ఆలోచించిన ఈశిక్షణాకాలము 'శిక్షా' కాలముగ తోచుచున్నది. ఉపాధ్యాయులకు ఈ సంవత్సరము రు॥85 స్టయిపెండ్ ఇవ్వడం 1-11-56 కంటె పూర్వపువారికి పూర్తి వేతనాలివ్వడం జరుగుచున్నది. గత సంవత్సరము వరకు శిక్షణోపాధ్యాయులందరికి పూర్తివేతనాలిచ్చి ఈ సంవత్సరం ఇవ్వకపోవడం చాల విచారకరమైన విషయము. ఈ ఇబ్బందులను తొలగించుటకై రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం వారి కృషివలన మన రాష్ట్ర ప్రభుత్వము ఒప్పుకొన్నట్లు రాష్ట్ర రాజధానినుండి అనేకపార్లు అధికార అనధికార వార్తలు వినివిని విసుగుచెందితిమి.

గౌరవనీయులగు ముఖ్య మంత్రిగారు ఉపాధ్యాయులకు న్యాయం చేకూర్చగలరని ఎన్నియో హామీలనిచ్చిరి. అంతకుపూర్వము పంచాయతీరాజ్య సమ్మేళనములో ఆర్థికమంత్రికూడ శిక్షణ పొందే ఉపాధ్యాయులకు పూర్తివేతనాలిచ్చుటకై నిర్ణయించినట్లు ప్రకటించిరి. రాష్ట్రఉపాధ్యాయసంఘాధ్యక్షులు, గౌరవాంగౌరవ్ కార్ దర్శిగార్లు ముఖ్య మంత్రి గారిని వేములవాడ పర్యటన సందర్భములోను, హైదరాబాదులోను కలిసినప్పుడు తప్పక లాభము చేకూర్చెదనని గట్టి హామీనిచ్చిరి, కానిహామీ ఇచ్చి ఇప్పటికి నెల గడచినది. ప్రభుత్వము మరి ఎట్టి సమాచారము లేకపోవడం తిరిగి ఆందోళన కలిగించుచున్నది

నిజానికి ఈ రోజులలోని అహార ధాన్యముల ధరలు విపరీతముగా పెరుగుటవలన ప్రజలు, ప్రభుత్వోద్యోగులు ఎన్నో ఇబ్బందులు నెదుర్కొనుచునే యున్నారు.

ఇలాంటి సమయములో ప్రత్యేకముగా ఈసంవత్సరము ఉపాధ్యాయులకు స్టయిపెండు నిచ్చి ప్రభుత్వము పరిశీలించుచున్నదా?

కావున ఇప్పటికైనా మా ఇబ్బందులను గమనించి ఉపాధ్యాయ విద్యార్థులు గూడ రాష్ట్ర ప్రభుత్వోద్యోగులే యని గమనించి వారి ఇబ్బందులను తొలగించుటకు ప్రభుత్వము తగు చర్యలు గైకొనగలదని కోరుతున్నాను.

ఇట్లు
ఒక ఉపాధ్యాయుడు.

ఉత్తరవియత్నాం పట్టణంపై దాడి

మాస్కో, ఫిబ్రవరి 9

ఉత్తర వియత్నాంలోని డాంగ్ హోయపట్టణంపై అమెరికన్ మరియు దక్షిణ వియత్నాం విమానాలు దాడి చేశాయని సోవియట్ వార్తాసంస్థటాస్ నేడు ప్రకటించింది.

ఒకేఆస్తిపై రెండుసార్లు పన్ను వసూలు

ఆర్యా!

జిల్లా కేంద్రమగు మహబూబ్‌నగర్ పట్టణము రోజురోజుకు అభివృద్ధిచెందుచున్నది. ఈ అభివృద్ధి చెందుచున్న గృహములలో వాటిని నిర్మించు విషయములో యెన్నో చిక్కులు ఏర్పడుచున్నవి. ఈ పట్టణము సుమారు ఒక మైలు వెడల్పు నాలుగుమైళ్ళపొడవు ఉత్తర-దక్షిణముగా అభివృద్ధి చెందియున్నది. పాతపట్టణముగాక క్రొత్త పట్టణము నిర్మిస్తున్న స్థలంలో గల భూమికి మునిసిపాలిటీవారిపన్ను, రెవిన్యూపన్ను వసూలు చేయబడుచున్నది. మునిసిపాలిటీవారి గృహపన్ను సంవత్సరానికి పూర్వముకన్న నాలుగురెట్లు పెరిగినది. తహసీలు వారి పన్ను గజమునకు రెండు నయాపైసలు వసూలు చేయబడుచున్నది.

ఈ ఇద్దరి యాజమాన్యంగల గృహములు స్థానిక బస్‌స్టాండునుండి బోయపల్లి గేటు, నల్లబావి, న్యూటవున్, సత్తూరి ధర్మశాల, వీరన్నపేట మొదలగు ప్రాంతములలోగల దాదాపు ఒకవెయ్యి గృహముల వరకు రెండు రకముల పన్నులు వసూలు చేయబడుచున్నవి. పట్టణ అభివృద్ధి పథకంక్రింద రెవిన్యూవారు పట్టేదారులనుండి కారిజు భాగాగా మార్చకపోవడం శోచనీయం. కావున ప్రజాహిత దృక్పథముతో రెవన్యులభారముతగ్గించుటకై రెవిన్యూ అధికారులకు, మునిసిపాలిటీ వారికి ప్రత్యేకాముఖమున విజ్ఞప్తిచేయుచున్నాను.

రామ్‌నగర్, ఇట్లు
మహబూబ్‌నగర్. టి. బసప్ప

హైదరాబాదులో గుమాస్తాల సభలు

(మా విలేఖరి)

హైదరాబాదు, ఫిబ్రవరి 8

ఆంధ్రప్రదేశ్ గుమాస్తాల ప్రత్యేక సదస్సు ప్రశాపకర్థి బోతీలో 13, 14 తేదీలలో జరుగుతాయి. ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ వి. వి. రాజు ఈ సభలకు అధ్యక్షత వహిస్తారు. రవాణాకార్మిక శాఖామంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి వీటికి ప్రారంభోత్సవము చేస్తారు.

శాసన సభ డిప్యూటి స్పీకర్ శ్రీ వాసుదేవనాయక్, శ్రీయుతులు వి. గోపాలకృష్ణయ్య ఎం.ఎల్.ఎ., నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎర్రంనత్వ నారాయణ ఎం.ఎల్.సి., శాసన సభ్యులు శ్రీ వి. నారాభూషణరావు, కొత్తూరి సీతయ్యగుప్త, టి. అజిత్యప్రసాద్ పాల్గొంటారు.

ఆంధ్రప్రదేశ్‌లోని 72 సంఘాల నుండి సుమారు 200మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారు.

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్, ఫిబ్ర 8

స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలోగల జిల్లా సమాచార పౌర సంబంధశాఖా కార్యాలయములో దాదాపు మూడు మాసముల నుండి కార్యతగల అధికారి లేకపోవడమువల్ల కార్యాలయ దైనందిన కార్యకలాపాల నిర్వహణలో సిబ్బంది చాలా శ్రమపడుచున్నారని తెలిసినది.

అతిగా మాట్లాడే అతివలు

స్టుట్‌గార్టు (జాడ్), ఫిబ్రవరి 8

అతిగా మాట్లాడే అతివలు ప్రపంచంలో సర్వత్రా కావున్నారు. పొరుగిటి వారిని గురించి రహస్యంగా కబుర్లు చెప్పుకోటానికి యీ అమ్మలక్కలు ఎక్కడబడితే అక్కడే (పనులు విడిచి) గుమికూడుతూ వుంటారు. దక్షిణ జర్మనీలో, ఇలాంటి వాళ్ళకు సంకేతంగా ఒక పెద్ద శిలా ప్రతిష్ఠను ఎదుకు ఏర్పాటు చేయకూడదా అన్నంతగా వీరున్నారు. సినిడెల్ ఫిన్‌లోని మార్కెట్ స్క్వేర్‌లోని పందిరిని ఇద్దరు స్త్రీలు మాట్లాడుతూనే అలంకరిస్తారు, మిగతా వారు కూడా తమ లోకంలో తాము వుంటారు.

(యు. పి. ఎస్.)

కరీంనగర్ సమితి వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు

(గోలకొండ పత్రిక విలేఖరి)

కరీంనగరం, ఫిబ్రవరి 8

కరీంనగరం పంచాయితీ సమితి పథకమున ఈ సంవత్సరం ఆఖరితో ఒక లక్ష 80 వేల రూపాయల విలువగల రసాయనిక ఎరువులు రైతులకు అవురూపకముగా పంచబడెను. కాలిలో 1 లక్ష 20 వేల రూపాయల విలువగల బడ్జెట్ నుండి సుమారు 60 వేల రూపాయల విలువగల రసాయనిక ఎరువులు రైతులకు అప్పుగా మంజూరు చేయబడెను.

10 వేల రూపాయలు సస్య సంరక్షణకు సంబంధించిన మందులు ఎండ్రిన్, గమేగ్జిన్ వగైరా సగం ధరపై సబ్సిడీ పద్ధతిపై పంచబడెను.

100 కొబ్బరి మొక్కలు ఉచితముగను, 200 మొక్కలు సగము ధరకు ఒక్కొక్క మొక్కకు 68 నయాపైసలు తీసుకొని పంచబడెను.

800 మామిడి మొక్కలు కూడా సగం ధరకు 68 నయాపైసల చొప్పున తీసుకొని పంచబడెను.

800 ఎకరములకు సరిపడునట్టి హైబ్రిడ్ మక్కలు విత్తనములు 8000 సంచులు వాల్గవ భాగము సబ్సిడిపై రూ. 6-75 లకు సంచి చొప్పున అమ్మబడెను.

చెరుకుపంట పండించునట్లు రైతులను ప్రోత్సహించుట ద్వారా చక్కెర, యాసవాడ, గన్నేశ్వరం, జగపల్లి, నగునూరు, అన్నారం మున్నగు గ్రామాలలో 8 ఎకరములు చెరుకు పెట్టుట జరిగినది. ప్రతి వ్యక్తికి 120 రూపాయల చొప్పున 80 మంది వ్యక్తులకు చెరుకు విత్తనం అప్పుగా ఇవ్వబడుచున్నది.

ఆయిల్ ఇంజనులు, ఎలక్ట్రిసిటి మోటార్లకొరకు ఒక లక్ష రూపాయలు ఈ సమితికి వచ్చినవి. ఒకవెయి రూపాయలకొరకు చొప్పున ఎలక్ట్రిసిటి మోటారు 16 వందలకొరకు చొప్పున ఆయిల్ ఇంజను ఋణమిచ్చుటకు తయారుచేసిన 110 మంది వ్యక్తుల నిన్నటుండి 60-70 మందికి మంజూరు చేయబడినవి

క్రొత్త పంటలను పండించేవిధముగా ప్రోత్సహించు కార్యక్రమం క్రింద 8 ఎకరముల అరటితోట పెట్టించుటం జరిగినది. ఇంకా 8 ఎకరములు పెట్టబడుము. దీనికై ప్రతి వ్యక్తికి ఎంత సహాయము చేయవలెను విషయమును స్టేడిగ్ కమిటీ నిర్ణయిస్తుంది.

కరీంనగర్ జిల్లాలో శ్రీగురుమూర్తి పర్యటన

(స్వ. వి.)

కరీంనగరం, ఫిబ్రవరి 8

కరీంనగరంజిల్లా పర్యటన సందర్భములో కార్మికరవాణా శాఖా మంత్రి వి. వి. గురుమూర్తి ఇటీవల వమ్మనూరు గ్రామం వచ్చినప్పుడు జిల్లా కలెక్టర్ శ్రీ డి. అరోరా, జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జె. చొక్కారావు వారికి స్వాగతమిచ్చారు.

వమ్మనూరు గ్రామప్రజల పక్షమున సర్పంచ్ శ్రీ నివాసరావు అప్పటి వేణుగోపాలస్వామి దేవాలయమును మరమ్మత్ చేయించ వలసినదిగా మంత్రిని కోరారు.

కరీంనగరం సమితి ప్రసిడెంటు శ్రీ గోపాల్ రావు గన్నేరువరంలో మంత్రికి స్వాగతం చెప్పారు.

శ్రీ వి. వి. గురుమూర్తి మాట్లాడుతు కరీంనగరం మరియు అదిలాబాద్ జిల్లాలు అన్ని రంగములలో వెనకబడిన జిల్లాలనియు, వీటిని ఇతర జిల్లాల స్థాయికి తెచ్చుటకై చాలా కృషిచేయవలసి యున్నదని అన్నారు.

(యు. పి. ఎస్.)

చతుర్థ ప్రణాళికలో పట్టణాభివృద్ధికి నూతన పథకం

హైదరాబాదు, ఫిబ్రవరి 8

పట్టణాలలో గృహ నిర్మాణానికి భూములు స్వాధీన పరచుకొని, మెరుగు పరిచేందుకు వీలుగా రూపొందించబడిన ఒక పథకం ఆమోదించబడినట్టయితే పట్టణాలలో గృహనిర్మాణ విషయంలో ప్రస్తుతం ఆచరించబడుతున్న ప్రభుత్వ విధానంలో కొన్నిమార్పులు సంభవమని తెలుస్తున్నది.

చతుర్థ ప్రణాళికలో పట్టణాభివృద్ధికి ప్రభుత్వం తన పెట్టిన ప్రత్యేక పద్ధతులలో ఇదొకటి రోడ్లు, పార్కులు, నల్లాలు, డ్రైనేజీ, పాఠశాలలు, అన్వకుల నిర్మాణానికి అనువుగా ఉన్న భూములు పట్టణాభివృద్ధి పథకంక్రింద స్వాధీనం చేసుకోబడుతవి. ఈ విషయాన్ని నేడు టౌన్ ప్లానింగ్ డైరెక్టర్ శ్రీ టి. వెంకట్రమణనాయుడు ఏ.ఎస్.ఎస్ విలేఖరికి తెలియ చేశారు.

ప్రాంతీయ భాషలకు ఇతోధిక ప్రోత్సాహం

ఇంగ్లీషు ప్రాముఖ్యాన్ని తగ్గించేందుకు పిల్లలమర్రి సూచన

హైదరాబాద్, ఫిబ్రవరి 8

ప్రాంతీయ భాషలను వెంటనే అయా రాష్ట్రాలలో అధికార భాషలుగా చేస్తే హిందీయేతరులకు "అధికార భాష" కాగలదనీ, ప్రాంతీయభాషలు అధికారభాషలయితే ఇంగ్లీషు ప్రాముఖ్యము దానంతటనే తగ్గిపోగలదనీ అసెంబ్లీలో మితవాద కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు నేడిక్కడ విలేఖరులతో అన్నారు.

మద్రాసు మొదలైనచోట్ల జరుగుతున్న హిందీవ్యతిరేక ఆందోళనలను ప్రస్తావించి, హిందీని బలవంతముగా రుద్దడమువల్ల ప్రజలు భీకాపులవుతున్నారని ఆయన అన్నారు.

ప్రభుత్వం ప్రజలఆందోళనను గమనించి హిందీని బలవంతగా రుద్దే ప్రయత్నాన్ని విరమించి, ప్రాంతీయభాషల అభివృద్ధికి కృషిచేయాలనీ శ్రీ వెంకటేశ్వర్లు సూచించారు. హిందీవాదుల ఒత్తిడికి ప్రభుత్వము లొంగిపోరాదని ఆయన అన్నారు.

జనాభాప్రాతిపదికపై కేంద్రఉద్యోగులలో రాష్ట్రాలవారీ కోటాలను నిర్ణయించాలనే సూచన పట్ల శ్రీ వెంకటేశ్వర్లు హర్షం వెలిబుచ్చారు

వివిధ ప్రాంతాల మధ్య వున్న అసమానతలే లింకుభాషవిషయమై ఉద్రేకాలకు కారణమని శ్రీ పిల్లలమర్రి అన్నారు. ప్రభుత్వము అనుసరిస్తున్న విధానాల వల్ల ప్రాంతాలమధ్య అసమానతలు తొలగిపోలేదనీ, యీ విషయంలో ఆంధ్ర గట్టి దెబ్బతిన్నదనీ, రాష్ట్రంలో భారీపరిశ్రమలను ప్రభుత్వరంగంలో ఇకా ఎక్కువగా ఏర్పాటు చేయాలనీ ఆయన సూచించారు. విశాఖపట్టణంలో ఐదవ ఉక్కుఫ్యాక్టరీని వెంటనే ఏర్పాటు చేయడానికి ప్రభుత్వము మీద ఒత్తిడితేవాలని ఆయన సూచించారు.

భారత దేశంలో ఆహార, వస్త్రాల తలసరి వినియోగం

శ్రీ శాస్త్రి వివరణ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

గత పదిహేనేళ్లలో జనాభా పెరిగినప్పటికీ ఆహార ధాన్యాలు, వస్త్రాల వినియోగంలో తలసరి ప్రమాణాన్ని పెంచడంలో భారతదేశము సాధించిన అభివృద్ధిని గురించి ప్రధాని శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి నేడొకఅంతర్జాతీయ పారిశ్రామిక వేత్తలు, కార్మికులు, వాణిజ్య ప్రముఖుల గోష్ఠిలో సగర్వముగా పేర్కొనిరి.

ప్రజలు అధిక సంఖ్యలలో సైకిళ్ళు, బోళ్ళు, చక్కెర మొదలగు వాడకపు వస్తువులను ఉపయోగించుట గురించి, నిరక్షరాస్యత, అనారోగ్యరంగాలలో మూడు ప్రణాళికలే సాధి పబడిన ప్రగతిని గురించి ప్రధాని పేర్కొన్నారు.

తమ సంభాషణలో ఒకచోట శ్రీ శాస్త్రి ఆగి, భాగ్యవంతములయిన దేశాల ప్రతినిధులవైపు తిరిగి తాము చెప్పేదంతా వారికి చాల ప్రాథమిక విషయాల వలె తోచవచ్చునని, కాని అవన్నీ భారతదేశములో అధికసంఖ్యాకుల అర్థికస్థోమతకు ఇంకా అందరానివేనని చెప్పారు.

ఈ గోష్ఠిలో ప్రధాని నాలుగవ పంచవర్ష ప్రణాళిక రూపురేఖలు వివరించారు.

ఫిబ్రవరి 24 న రాష్ట్రబడ్జెటు సమర్పణ

హైదరాబాద్, ఫిబ్ర 8

1965-66 సంవత్సరపు రాష్ట్రబడ్జెటు ఫిబ్రవరి 24 వ తేదీన ఉదయం 11 గంటలకు ఉభయ సభలలో ఒకే మారు ప్రతిపాదింపబడగలదు.

శాసనసభలో ఆర్థిక మంత్రి డా॥ ఎం.చెన్నారెడ్డి క్రొత్త సభ్యులప్రమాణ స్వీకారోత్సవము ముగియగానే బడ్జెటును ప్రతిపాదించెదరు.

భువనగిరిలో హిందీ గ్రంథాలయ

భువనగిరి, ఫిబ్రవరి 8

భువనగిరి పట్టణములో యిటీవల హిందీ గ్రంథాలయం ఒకటి ప్రారంభించబడినది. అధ్యక్షులు శ్రీ బంకట్ లాల్ శర్మ, ఉపాధ్యక్షులు శ్రీ రాందేవు బరోడా, శ్రీ గోవర్ధన్ బజాజ్ లో గౌరవ అతి. కార్యదర్శిగా శ్రీ కిషన్ శర్మ ఎన్నికయినారు.

(స్వ. వి.)

వేసవిలో అధిక శిశు జననాలు

వైద్యనిపుణుల పరిశోధనలు

హాంబర్గు, ఫిబ్రవరి 8

జననాల సంఖ్య అప్పటి వాతావరణాన్నిబట్టి ఎత్తవరకు మారుతూ వుంటుందన్న అంశాన్ని పశ్చిమ బెర్లిన్ వైద్యనిపుణుడు డాక్టర్ కెకేరియస్ ఇటీవలనే వివులంగా పరిశీలించారు. నికోలిన్ నగరంలోవున్న మహిళల ఆస్పత్రి, నర్సుల పాఠశాలకు సంబంధించినవారు డాక్టర్ కెకేరియస్. 'అర్మన్ విక్లీ మెడికల్ రెవ్యూ' అనే పత్రికలో వెలువడిన వీరి పరిశోధనల ప్రకారం బాహ్యప్రపంచంలోని ఉష్ణోగ్రతకూ, శిశు జననాలకు సంబంధం వున్నట్లు వెల్లడయింది.

మానవుని భౌతికకాయమీద, శారీరంగాను వచ్చే మార్పులకు, వాతావరణానికి ఎత్తసంబంధం వుంటుందో తెలిసికోవటమన్నది ఎంతో క్లిష్టమైన సమస్య. ఈ రంగంలో ఒక్కొక్కమార్పు పొంపట్లు జరగటానికి అవకాశము ఉన్నది. వాతావరణపు రీతులను పరిశోధించటం కొన్ని ప్రత్యేకమైన నిర్ణయాలు చేయటం ఏమాత్రం సులభమైన అంశంకాదు. సాగరికత, సాంకేతిక విజ్ఞానం అన్న అంశాలు కూడా ఈ సందర్భంలో ఎంతో ప్రముఖమైన పాత్ర నిర్వహిస్తాయని, చలికాలంలో ఇళ్లలోనేవుంటూ వేడిగాలిని కృత్రిమముగా సృష్టించుకునేదుకు అలవాటుపడ్డవారి మీద యీ వాతావరణ ప్రభావం చాలా బాగా ప్రసరిస్తుంది అని ఆ డాక్టరు పేర్కొన్నారు.

1959లో ఆగస్టు, జూలై, జనవరి మాసాలలో ప్రతిరోజూ పశ్చిమజర్మనీలో ఎంత మంది జన్మించారో అర్మన్ రిసెర్చి సొసైటి సహాయంతో కనుక్కొంటం జరిగింది. ఈ అంచనాల ప్రకారం ఏ సంవత్సరంలోనైనా అదే రోజున ఎక్కువ మంది జన్మిస్తున్నట్లు వెల్లడయింది. ఇది కేవలం కాకతాళీయం కాదనే అంశాన్ని డాక్టర్ కెకేరియస్ సోదాహరణంగా నిరూపించగలిగారు.

ప్రతిరోజూ, యీ మాసాలలో వుండే సరాసరి ఉష్ణోగ్రతను కూడా డాక్టర్ కెకేరియస్ అంచనావేశారు. ఈ సందర్భంలో బెర్లిన్‌లోని "ఫ్రీ యూనివర్సిటీ" వారు ఆయనకు సాయపడ్డారు. దాదాపు అదే వాతావరణాన్ని కలిగిన ఆయిదు భాగాలలో పశ్చిమ జర్మనీని విభజించటం జరిగింది. ఎప్పటికప్పుడు ఉష్ణోగ్రతల కూడా తీసికోవటం జరుగుతూనే వున్నది.

ఈ లెక్కల ప్రకారం బాగా వేడి వున్న మరు టిరోజునే ఎక్కువమంది జన్మిస్తున్నట్లు తేటతెల్లమయింది. అంటే ఆ రెండు ప్రాంతాలలో జూలై 11 నవే చాలా మంది శిశువులు జన్మించారన్న మాట (యు.పి.ఎస్.)

నగర ప్రాంతాలలో భవనాల నిర్మాణానికి

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచనలు

న్యూఢిల్లీ, ఫిబ్ర 8

భవననిర్మాణ పరికరాల విషయములో పరిశోధనాసంస్థలు సిఫార్సులు చేసినతర్వాతనాటి అమలుజరపడంలో గలఆలస్యాన్ని తొలగించడానికి, నగర ప్రాంతాలలో ప్రయోగాత్మక, ప్రదర్శనపూర్వకమైన భవనాలను, ఇళ్ళను నిర్మించడానికి, ఒకపథకాన్ని కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకు పంపింది. పరిశోధనల ఫలితంగా రూపొందించిన కొత్తపద్ధతులలో ఇళ్ళను నిర్మించి, వాటిమచిచెడ్డలను తెలుసుకోడానికి ఈ పథకం అమలు జరుపుతున్నారు.

భవననిర్మాణ పరికరాల తయారీలో మేలురకం విధానాలు, మురుగు నీటిపారుదల, మంచినీటిసరఫరావంటి అత్యవసర కార్యక్రమాలనుకూడ ఈ పథకంకింద అమలు జరుపుతారు.

ప్రయోగ నిమిత్తం గృహాలనిర్మాణము, పరిశోధనలు, గణాంక సమాచార సేకరణకు తృతీయ ప్రణాళికలో కేటాయించిన ఒక లక్షరూపాయలతో పై పథకానికి రూ 88 లక్షలు కేంద్ర గృహనిర్మాణ మంత్రిత్వశాఖ కేటాయించింది. ఈ పథకం ప్రాతిపదికగా కార్యక్రమాలను రూపొందించి మదింపులనిమిత్తం పరిశీలనకూ, నిధుల విడుదలకూ జాతీయ భవననిర్మాణ సంస్థ డైరెక్టరుకు పంపాలని రాష్ట్ర ప్రభుత్వాలను కోరడం జరిగింది.

40 గంటలలో కొత్త వంతెన

ఎసెన్ (జాడ్), ఫిబ్రవరి 8

720 అడుగుల పొడవు, 18 అడుగుల వెడల్పువున్న వంతెనొకదానిని ఎసెన్ నగరంలో 40 గంటలలోగా తయారు చేశారు. దీని అడుగున మరో రెండు సంవత్సరాలపాటు వేరే వంతెన పనిజరుగుతున్నా, రాకపోకలు యీ వంతెనమీద నిరాటంకముగా సాగిపోతూనే వుంటాయి. ఎక్కడబడితేఅక్కడికి తరలించటానికిలేదా వంతెన ఖరీదు దాదాపు 18 మిలియను మార్కులు ఉండుది

(యు పి ఎస్.)

లండన్‌లో భారత పార్లమెంట్ సభ్యులు

శ్రీ ఫ్రీమన్‌ను కలుసుకున్నారు

లండన్, ఫిబ్రవరి 8

ఇండియాలో బ్రిటిష్ హైకమీషనరుగా నియమితులయిన శ్రీ జాన్ ఫ్రీమన్‌తో భారత పార్లమెంటు సభ్యులు ముగ్గురు ఈనెల 6న విందారగించారు. వారిపేర్లు-లోకసభసభ్యులు శ్రీ టి. ఆర్. చంద్రశేఖర్ (మైసూరు), శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ (బీహార్), రాజ్యసభ సభ్యుడు శ్రీ ఎమ్. ఎస్. గురుపాదస్వామి (మైసూరు) లండన్‌లో జరిగినది ఈ విందు.

భారత ప్రతినిధి వర్గంలో నాలుగవ సభ్యుడు శ్రీ ఎ.ఎస్. విద్యాలంకార్ నిన్న మధ్యాహ్నం పదిన్నరకు లండన్‌కు చేరారు. వీరందరూ భారత పార్లమెంటు శాస్త్రవైజ్ఞానిక సంఘం సభ్యులు. కామన్ వెల్త్ వ్యవహారాలశాఖ ఆహ్వానంపై బ్రిటన్‌లో నెలరోజులు పర్యటిస్తున్నారు.

వచ్చేవారం వీరు పార్లమెంటు భవనాలను చూస్తారు. పార్లమెంటు సభ్యుడు శ్రీ టామ్ డాల్ డేల్‌తో మంతనాలు జరుపుతారు, లేబర్ పార్టీ, కన్సర్వేటివ్ పార్టీ ప్రధాన కార్యాలయాలకు వెళతారు.

హీత్రోవెల్, అణువిద్యుత్ కేంద్రం సందర్శించి సాంకేతిక శాఖామంత్రి శ్రీ ఫ్రాంక్ కన్నిన్స్‌ను కలుసుకుంటారు. కళాశాలలనూ, పాఠశాలలనూ చూచి శాస్త్రవైజ్ఞానిక పరిశ్రమిక పరిశోధనల శాఖతో మంతనాలు జరుపుతారు.

పర్యటన పూర్తయి భారతదేశానికి వెళ్ళే ముందు మళ్ళీవీరు శ్రీ ఫ్రీమన్‌ను కలుసుకుంటారు. కామన్స్ సభలో మూడు రాజకీయ పక్షాల సభ్యులూ ఏర్పాటుచేసేవిందులో పాల్గొన్నారు.

"పనిముట్లగది" సౌకర్యాలపై అఖిల భారత గోష్ఠి

హైదరాబాద్, ఫిబ్రవరి 8

'పనిముట్లగది సౌకర్యాలపై ఐదు రోజులపాటు జరుగనున్న అఖిలభారత గోష్ఠిని నేడక్కడ జూబిలీహాలులో అడ్మినిస్ట్రేటివ్ స్టాఫుకాలేజి ప్రిన్సిపాలు, ప్రగాటూల్స్ కార్పొరేషన్ అధ్యక్షులు శ్రీ ఆర్. ఎల్. గుప్త ప్రారంభించారు.

హంగరీ, అమెరికా, ఇంగ్లండు, రష్యా, తదితర విదేశాలనుండి ప్రతినిధులుకూడ ఈ గోష్ఠిలో పాల్గొంటున్నారు.

నేటి గోష్ఠిలో హైదరాబాదు అర్వింద్ మెటల్ వర్క్సు కార్యదర్శి శ్రీ గురుప్రసాద్. న్యూఢిల్లీ డెవలప్ మెంటు కమిషనరు కార్యాలయపు డిప్యూటి డైరెక్టరు శ్రీ ఆర్. ఎమ్. దేవ, బెల్కొ సర్జికల్స్ అండ్ టూల్స్ చీఫ్‌సూపరింటెండెంటు శ్రీ ఎల్.ఎన్. టాండన్, రాయల్ మెటల్ ఇండస్ట్రీస్‌కు చెందిన శ్రీ ఆర్. సీతారామశాస్త్రి వివిధ విషయాలపై పత్రాలను చదివారు.

వజ్రాల అమ్మకంలో 3 లక్షలు రాబడి

బొంబాయి, ఫిబ్రవరి 8

ప్రభుత్వాధ్యర్యానగల జాతీయ గనుల అభివృద్ధి సంస్థ గత నాలుగు దినాలుగా ఇక్కడ జరిపిన వజ్రాల అమ్మకంద్వారా 3 లక్షల రూపాయలు లభించాయి ఈ అమ్మకం రేపుకూడా కొనసాగించబడుతున్నది. రేపు 2076 వజ్రాలు అమ్మకానికి వుంచుతారు.

ఈ నాలుగు దినాలలోను 1700 వజ్రాలు అమ్మకమైనాయి.

తరువాత బొంబాయి వజ్రాల వర్తకుల సంఘము కావించిన విందులో మాట్లాడుతూ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ యస్. ఎన్. బిల్ గామి వజ్రాల ఉత్పత్తికయి అధునాతన పథకాన్ని కోటిన్నర వ్యయంతో కార్పొరేషన్ నిర్వహించదలుస్తున్నదనీ 1967 మధ్య ప్రాంతాలకు ఏటా 22500 రత్నుల వజ్రాలు ఉత్పత్తి కాగలవని భావిస్తున్నామనీ అన్నారు.

నిజాం కళాశాల విద్యార్థిని ఎ.కె. మంజులా చెల్వరాజ్

ఇటీవల తిరుపతిలో జరిగిన అంతర్విశ్వవిద్యాలయ చతుర్థ యువజనోత్సవాలలో స్థానిక నిజాం కళాశాల (బి.ఎ. 1) విద్యార్థిని కుమారి ఎ.కె. మంజులా చెల్వరాజ్‌కు కా స్త్రీయ నృత్యంలో ప్రథమ బహుమతి లభించింది.

క్యాన్సర్ వ్యాధి నివారణకు కృషి

జూరిచ్ (జాడ్), ఫిబ్ర 8

ఊపిరితిత్తులకు వచ్చే 'క్యాన్సర్'కు నివారణోపాయం ఆలోచించేందుకుగాను ప్రస్తుతం జూరిచ్‌లోని పశ్చిమ జర్మన్ అణు పరిశోధన కేంద్రంలో రేడియో యాక్టివ్ ప్రసార వాయువులపై యీ నాడు పరీక్షలు జరుగుతున్నాయి. ఊపిరితిత్తులలో క్యాన్సర్ వచ్చిన సమయములో కలిసిపోయే వాయువులు ఒక తెరమీద యేర్పాటు చేయబడినవి. ఈ పద్ధతి ద్వారా 'క్యాన్సర్' నివారణోపాయాలు ఆలోచించగలమని వైద్యులు భావిస్తున్నారు. (యు.పి.ఎస్.)

13 లక్షల విలువగల దొంగ బంగారం

గత డిసెంబరునెలలో పట్టుబడి

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 8

భారత ప్రభుత్వ కస్టమ్స్ అధికారులు గత డిసెంబరులో దొంగతనముగా రవాణాఅయిన బంగారం, తదితర సరుకులు మొత్తము 58 లక్షల విల